

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 235 | పేజీలు 12 | వెల 4/- | బుధవారం 13 ఆగష్టు 2025




# అమరావతి @ టాప్ స్పీడ్

## - రికార్డ్ వేగంలో రాజధాని పూర్తి చేయండి: సీఎం ఆదేశం


- బెస్ట్ లివబుల్ సిటీగా రూపాంతరం
- రియల్ టైమ్ పర్యవేక్షణతో పనుల వేగవంతం
- రైతులకు ఇబ్బంది లేకుండా ప్లాట్ల బదిలీ నిర్వహణ
- నిర్మాణాల్లో నాణ్యతకు సడలింపు లేదు
- ఇసుక చోరీపై కఠిన చర్యలు - సీఎం హెచ్చరిక
- భవనాల కోసం వేగవంతమైన భూ కేటాయింపులు
- పెట్టుబడిదారుల కోసం సౌకర్యాల సమగ్ర అభివృద్ధి
- ఎకానమీ, ఉద్యోగాలు, జీవనోపాధి పైన ప్రత్యేక దృష్టి
- గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా అమరావతి అభివృద్ధి
- రాజధాని నిర్మాణ పనతంతంతంతుల పురోగతిపై నిర్వహించిన సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి రాజధాని నిర్మాణాలను రికార్డు టైమ్‌లో నాణ్యతతో పూర్తి చేసి, ప్రపంచంలో ఉత్తమ లివబుల్ సిటీగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు ఇచ్చారు. రియల్ టైమ్ పర్యవేక్షణతో పనులు సకాలంలో పూర్తి చేయించి, రైతులకు ప్లాట్ బదిలీలలో ఇబ్బందులు రాకుండా చూడాలని, భూముల కేటాయింపులు వేగవంతం చేయాలని సూచించారు. పెట్టుబడులు, ఉద్యోగాలు పెంచి అమరావతిని ఆధునిక, సుస్థిర నగరంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# విజన్ ఉంది.. యాక్షన్ మీది!

## - యంగ్ ప్రొఫెషనల్స్ సమావేశంలో సీఎం చంద్రబాబు

- చీకటి నుంచి చైతన్యదిశగా.. యువత చేతుల్లో అభివృద్ధి
- స్వర్ణాంధ్ర విజన్ 2047.. యువత చేతుల్లో రేపటి రాష్ట్రము
- యంగ్ ప్రొఫెషనల్స్ = విజన్ + మిషన్
- నియోజకవర్గమే ప్లాన్..యువతే ప్లానర్
- స్వచ్ఛమైన లక్ష్యాలు, సమగ్ర అభివృద్ధికి పునాది
- చదువు, చొరవ, చిత్తశుద్ధితో చరిత్ర సృష్టించండి
- ప్రజలతో కలిసి - ప్రభుత్వానికి తోడుగా మారండి
- నాయకుడి మార్గదర్శనంతో యువ శక్తికి దిక్సూచి
- విజన్ 2020 నుంచి స్వర్ణాంధ్ర 2047 దిశగా ప్రయాణం
- సెమీకండక్టర్ యూనిట్ - టెక్నాలజీ ఏపీలోకి అడుగుపెడుతోంది
- ప్రతి అడుగూ ప్లాన్‌తో వేసితే... అభివృద్ధే గమ్యం





# 'స్త్రీ శక్తి'కి సర్వ సిద్ధం

## ఎక్కడా అసౌకర్యం కలుగకుండా, పునరావృతమయ్యే సమస్యలు లేకుండా చర్యలు తీసుకోండి: సీఎం

- ఉచిత బస్సులకు సర్వ సిద్ధం
- 15న సీఎం చేతుల మీదుగా ప్రారంభం
- భద్రత, మర్యాదపై ప్రత్యేక దృష్టి
- ఈ-పాస్ టికెట్లకు టెక్ సపోర్ట్
- బస్సుల్లో రద్దీకి కట్టడి, పరిశుభ్రతకు ఆదేశాలు
- బ్రేక్‌డౌన్ లేని సేవల దిశగా చర్యలు
- ప్రతి బస్సు మహిళ సాధికారతకు చిహ్నం
- సమీక్షలో సీఎం స్పష్టమైన ఆదేశాలు

# 'స్త్రీ శక్తి'కి సర్వ సిద్ధం

## ఎక్కడా అసౌకర్యం కలుగకుండా, పునరావృతమయ్యే సమస్యలు లేకుండా చర్యలు తీసుకోండి: సీఎం

- ఉచిత బస్సు ప్రయాణానికి రాష్ట్రవ్యాప్తంగా సర్వ సిద్ధం
- 15న విజయవాడలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభం
- మహిళల భద్రత, మర్యాదపూర్వక సేవలపై ప్రత్యేక దృష్టి
- ఈ-పాస్ టికెట్లకు సాంకేతిక ఆధారంగా చక్కటి అమలు
- బస్సుల్లో రద్దీ నియంత్రణ, బస్ స్టేషన్ల పరిశుభ్రతకు ప్రత్యేక ఆదేశాలు
- బ్రేక్‌డౌన్ లేని సేవలు.. మరమ్మతులు, మౌలిక వసతుల విస్తరణ
- ఆటో డ్రైవర్ల పథకాలపై సమగ్ర అధ్యయనం త్వరలో
- ప్రతి బస్సు మహిళల సాధికారతకు చలిచౌకగా మారబోతుంది
- అధికారులతో సమీక్షలో సీఎం ఆదేశం



**అమరావతి, ఆగస్ట్ 12(ఎల్లో సింగం):** రాష్ట్రంలోని మహిళలు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 15 నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం 'స్త్రీశక్తి' సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమీక్షలో సీఎం అధికారులను ఆదేశించారు. అధిక రద్దీకి అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నిర్వహణ సమర్ధంగా చేయాలని, అందుకు తగ్గట్టు సామర్థ్యం పెంచుకోవాలని, భద్రత కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని... ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలుకు సంబంధించి ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి అనుగుణంగా పథకాన్ని మరింత మెరుగ్గా అమలు పరచాలని సీఎం నిర్దేశించారు. సర్వీస్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సేవలు అందించేలా చూడాలన్నారు.

**సమస్యలు వెంటనే పరిష్కరించేలా...**

'ఈపోస్ మిషన్లకు జీపీఎస్ తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ట్రాక్ చేయడం ద్వారా ప్రయాణికులకు సమాచారాన్ని అందించాలి. ఆర్టీజీఎస్‌తో అనుసంధానమై పనిచేయాలి. సమస్యలు ఎక్కడైనా ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేలా వ్యవస్థ సిద్దంగా ఉండాలి. బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉండాలి. ఎప్పటికప్పుడు చెత్త తొలిగించాలి. టాయిలెట్లను ప్రతి 2 గంటలకు ఒకసారి శుభ్రపరచాలి. దీనిపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రయాణికులు ఎక్కడా అసౌకర్యానికి గురి కాకూడదు. అన్ని బస్ స్టేషన్లలో తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలి. రూ.30 కోట్లతో చేపట్టిన బస్ స్టేషన్ల మరమ్మతులు, పెయింటింగ్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి కావాలి. అవసరమైన చోట్ల కొత్తగా ఫ్యాన్లు, చైర్లు ఏర్పాటు చేయాలి. ప్యాసింజర్లకు సహకరించేలా 24 గంటలు ఆర్టీసీ సిబ్బంది బస్ స్టేషన్‌లో అందుబాటులో ఉండాలి.

**బ్రేక్ డౌన్‌లు తలెత్తకుండా:**

రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు అదనంగా నడపాల్సి వస్తుండటంతో బస్సులు ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డనరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలు రాష్ట్రమంతా ప్రయాణించవచ్చని వివరించారు. వీరికి జీరో ఫేర్ టిక్కెట్ కోసం ఈపోస్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ ఆగస్ట్ 14కల్లా అప్డేట్ చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి సిబ్బందికి శిక్షణ కూడా పూర్తయ్యిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకాన్ని ముఖ్యమంత్రి ఈనెల 15న మధ్యాహ్నం విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ప్రారంభిస్తారు. మరోవైపు సమీక్షలో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు అందించే సాయంపైనా అధికారులతో చర్చించారు. ఆటో డ్రైవర్లకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో కలిపి... కొత్త పథకం రూపొందించేందుకు సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు.

# సెమీ కండక్టర్ యూనిట్‌కి కేంద్రం గ్రీన్ సిగ్నల్

## - కేంద్రానికి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు

- ఏపీకు సెమీ కండక్టర్ బూస్ట్!
- టెక్ విప్లవం వైపు ఏపీ తొలి అడుగు: సెమీ కండక్టర్ యూనిట్‌కు కేంద్ర ఆమోదం
- చంద్రబాబుకు మోదీ గిఫ్ట్: ఏపీకి సెమీ కండక్టర్ యూనిట్ కేటాయింపు
- సెమీ కండక్టర్ కేంద్రం... ఏపీకి చరిత్రాత్మక అవకాశం!
- ఇది కేవలం యూనిట్ కాదు... టెక్ ఆంధ్రకు శుభారంభం!
- ఏపీ టెక్ కేంద్రంగా మారుతోంది: కేంద్ర నిర్ణయంపై సీఎం హర్షం
- సెమీ కండక్టర్ యూనిట్‌తో ఉద్యోగావకాశాల వర్షం
- 'మీ సహకారం మరువలేం' సీఎం చంద్రబాబు

**అమరావతి, ఆగస్ట్ 12(ఎల్లో సింగం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో మరో మైలురాయి చేరింది. కేంద్ర కేబినెట్ తాజాగా ఆంధ్రప్రదేశ్‌కు సెమీ కండక్టర్ యూనిట్‌ను కేటాయించడం గౌరవవంతమైన నిర్ణయంగా నిలిచింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయంపై తమ హృదయపూర్వక కృతజ్ఞతలు ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఫోన్‌లో మాట్లాడి, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటుకు దక్షిణ కొరియా ఆధారిత అపాక్ట్ కంపెనీ లిమిటెడ్ ముందుకొచ్చింది. ఈ సంస్థ దాదాపు రూ.468 కోట్ల పెట్టుబడితో మొబైల్ ఫోన్లు, సెట్‌టాప్ బాక్సులు, ఆటోమోటివ్ ఈసీయూ, గృహ వినియోగ ఎలక్ట్రానిక్ పరికరాలకు అవసరమైన సెమీ కండక్టర్ల ఉత్పత్తి చేపడుతుంది. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ రంగంలో విశేషమైన పురోగతిని సాధించనుంది.

పరిశ్రమల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు పెద్ద తోడుగా నిలవనుందని పరిశ్రమల వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రత్యేకించి, ఈ యూనిట్ స్థాపనతో కలసి స్థానిక ఉపాధి అవకాశాలు పెరగడం, పెట్టుబడులు దక్కడం, మరియు ఆర్థిక స్థిరత్వం మరింత బలోపేతం కావడం అందరి ఆశ.

ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌ను ఒక ఆధునిక, టెక్ ఆధారిత రాష్ట్రంగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. "ప్రాంతీయ యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి కొత్త శక్తి చేకూరుతుంది," అని ఆయన పేర్కొన్నారు.

ఈ యూనిట్ ద్వారా రాష్ట్రంలో పరిశ్రమల విస్తరణకు దోహదపడుతూ, సాంకేతిక రంగంలో విశ్వ స్థాయిలో పోటీపడే దిశగా ఆంధ్రప్రదేశ్ ముందుకు వెళ్లనుంది. దీంతో పాటు, ఈ పెట్టుబడి ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థను సుస్థిరతకు తీసుకెళ్లడంలో కీలకమవుతుంది.

ఇది కేంద్రం రాష్ట్ర అభివృద్ధికి ఇచ్చిన విశిష్ట బహుమతిగా భావిస్తూ, ప్రధాన మంత్రి మోదీ, కేంద్ర మంత్రులు, స్థానిక అధికారులు అందరం కలిసి పని చేస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సెమీ కండక్టర్ తయారీ పరిశ్రమ అభివృద్ధికి ఇది ఒక కొత్త పథకం అని, రాష్ట్రానికి దీని ద్వారా భారీ ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# అమరావతి @ టాప్ స్పీడ్

## - రికార్డ్ వేగంలో రాజధాని పూర్తి చేయండి: సీఎం ఆదేశం

- బెస్ట్ లివబుల్ సిటీగా రూపాంతరం
- రియల్ టైమ్ పర్యవేక్షణతో పనుల వేగవంతం
- రైతులకు ఇబ్బంది లేకుండా ప్లాట్ల బదిలీ నిర్వహణ
- నిర్మాణాల్లో నాణ్యతకు సడలింపు లేదు
- ఇసుక చోరీపై కఠిన చర్యలు - సీఎం హెచ్చరిక
- భవనాల కోసం వేగవంతమైన భూ కేటాయింపులు
- పెట్టుబడిదారుల కోసం సౌకర్యాల సమగ్ర అభివృద్ధి
- ఎకానమీ, ఉద్యోగాలు, జీవనోపాధి పైన ప్రత్యేక దృష్టి
- గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా అమరావతి అభివృద్ధి
- రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి, ఆగస్టు 12(ఎల్లో సింగం):**
రికార్డు టైమ్ లో రాజధాని అమరావతి నిర్మాణ పనులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువు కంటే ఆరు నెలల ముందే పనుల్ని పూర్తి చేసి నగర నిర్మాణం పూర్తవ్వాలని సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాజధాని నిర్మాణ పనుల పురోగతి సహా, వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు తదితర అంశాలపై ముఖ్యమంత్రి  సీఆర్డీఏ, ఏడీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి పి.నారాయణ, పురపాలక, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులతో పాటు రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టు సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ప్రపంచంలో అత్యుత్తమ నివాస నగరంగా అమరావతి నిర్మాణం జరగాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానిలో ఎల్పీఎస్ లే అవుట్లలో అభివృద్ధి పనుల పురోగతి సహా  మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ఉద్యోగులు, న్యాయమూర్తుల నివాస భవనాలు, రహదారులు, డక్ట్ లు లాంటి ట్రంక్ ఇన్ఫ్రా, వరద నియంత్రణ పనులు జరుగుతున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. రాజధానిలో ప్రస్తుతం ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని 74 పనులు ప్రారంభమయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. కాంట్రాక్టు సంస్థలు ఆయా పనుల్ని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని తేల్చి చెప్పారు. రాజధానిలో చేపడుతున్న నిర్మాణ పనుల ప్రగతి ప్రజలకు కనిపించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతీ నెలా అమరావతి పనుల పురోగతిపై సమీక్ష చేస్తానని సీఎం అన్నారు. సమయం ప్రకారం పనులు పూర్తి కాకపోతే ఎందుకు కాలేదన్న అంశంపై సదరు కాంట్రాక్టు సంస్థతో పాటు అధికారులు కూడా బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. దీంతో పాటు రియల్ టైమ్ లో పనుల పురోగతిని కూడా పర్యవేక్షిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఆటో పైలట్ మోడ్ లో పనులు జరగాలని సూచించారు.

### రైతులకు ఇబ్బంది లేని రీతిలో ప్లాట్ల బదిలీ

రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రాజధాని రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయంలో రైతుల విజ్ఞప్తులను పరిశీలించి మాస్టర్ ప్లాన్  కూడా ప్రభావితం కాకుండా ఆయా సమస్యల్ని పరిష్కరించాలని సీఎం స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి నారాయణ వారం రోజుల్లోగా ఈ అంశాన్ని కొలిక్కి తెస్తామని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని పనులు జరగక పోవటంతో నిర్మాణానికి తెచ్చిన ఇనుము, సామాగ్రి తుప్పు పట్టి పోయిందని కాంట్రాక్టర్లు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. నిర్మాణం కోసం సేకరించిన ఇసుక నిల్వల్ని కూడా గత పాలకులు ఎత్తుకెళ్లారని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ఇసుకను భర్తీ చేయాల్సిందిగా మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.
లిభూములిచ్చిన సంస్థలకు వేగంగా అనుమతులు
రాజధాని అమరావతిలో కార్యాలయాల నిర్మాణాలు చేపట్టనున్న వివిధ సంస్థలకు వేగంగా అనుమతులు ఇవ్వాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. బిట్స్ పిలానీ, ఎక్స్ ఎల్ఆర్ఐ  తదితర సంస్థలకు త్వరితగతిన భూమిని కేటాయించాలని సూచించారు. అలాగే ఇప్పటి వరకూ రాజధాని ప్రాంతంలో భూములిచ్చిన 72 సంస్థలు ఏమేరకు నిర్మాణాలు చేపడుతున్నాయో నిరంతరం పర్యవేక్షించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సంస్థలకు స్థలం ఇచ్చేస్తేనే పని పూర్తి కాదని వీటికి అనుసంధానంగా పెట్టుబడులు, వెంచర్లు కూడా రావాలన్నారు. ఒక్కో ఇటుకా పేరిస్తేనే రాజధాని నిర్మాణం పూర్తి అవుతుందని సీఎం అన్నారు. రాజధాని నగరంలో పెట్టుబడులతో పాటు నగరాభివృద్ధి కూడా జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. పెద్ద ప్రాజెక్టులను సీబీఎన్ మాత్రమే సమర్ధంగా చేయగలుగుతారని ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీ కూడా చెప్పారని.. ఈ క్రెడిబిలిటీకి నష్టం కలగకుండా చూడాలన్నారు. అమరావతిలో  స్పోర్ట్ సిటీ, పర్యాటక ప్రాజెక్టులు, ఎయిర్ పోర్ట్, బయోటెక్నాలజీ, విద్యాసంస్థలు, ఆస్పత్రులు ఇలా వివిధ రంగాల్లో పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు.

### ఎకానమీ, ఎంప్లాయిబిలిటీ, లివబులిటీ లక్ష్యం

కేవలం భవనాల అభివృద్ధితో మాత్రమే రాజధాని నగరం పూర్తి కాదని ఆర్ధిక కార్యకలాపాలు కూడా పెద్ద ఎత్తున రావాల్సి ఉందని తెలిపారు. నిర్మాణాలను పూర్తి చేసి రాజధాని నగరంగా విజిబిలిటీ వస్తే పెట్టుబడిదారులు వచ్చి ఆర్ధికంగా పరిపుష్టం అవుతుందన్నారు. తద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగటంతో పాటు నివాస యోగ్యమైన నగరంగా అమరావతి మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నాలెడ్జి ఎకానమీ, స్టార్టప్స్ లాంటి ఎకో సిస్టం కూడా రాజధాని నగరంలో కల్పించాలని సూచించారు. దేశంలోని అత్యుత్తమ పది రియల్ ఎస్టేట్ కంపెనీలను కూడా ఆహ్వానించి ఇక్కడ ప్రాజెక్టులు చేపట్టేందుకు అవకాశం కల్పించాలని సీఎం పేర్కొన్నారు. రాజధాని నగరాన్ని గ్రీన్ ఎనర్జీ కారిడార్ గా మార్చేందుకు ఈవీ వాహనాలను ప్రోత్సహించాలన్నారు. సీడ్ కేపిటల్,క్యాపిటల్ సిటీ, కేపిటల్ ఏరియా ప్రాంతాల్లో గాలి నాణ్యత ఎలా ఉందో కూడా నమోదు చేసి వివరాలు ప్రదర్శించాలని అధికారులకు సూచించారు.



## తూర్పు గోదావరి అభివృద్ధిపై సీఎం చంద్రబాబుతో సోము వీర్రాజు భేటీ

**అమరావతి, ఆగష్టు 12(ఎల్లో సింగం):**
సీఎం చంద్రబాబు నాయుడుతో వారిని అమరావతిలో  మర్యాదపూర్వకంగా కలిసి, తూర్పు గోదావరి జిల్లాలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగిందనీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లాలో నీటి పారుదల సదుపాయాల మెరుగుదల, జాతీయ రహదారుల విస్తరణ, పర్యాటక రంగ అభివృద్ధి, గృహ నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల అభివృద్ధి, అలాగే గండి పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధి వంటి అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందనీ తెలిపారు. అనంతరం వీర్రాజు సీఎంకు గండి పోచమ్మ తల్లి చిత్ర పటాన్ని అందజేశారు.

## 30 ఏళ్ల తర్వాత పులివెందులలో స్వేచ్ఛా ఓటు

- ఇది ప్రజల ధైర్య విజయం: పల్లా
- వైసీపీ లక్కీ నంబర్‌కే ప్రజలు ఛాలెంజ్
- ఎన్నికలు కాదు.. ప్రజాస్వామ్య పునరుజ్జీవనం
- తప్పుడు ఆరోపణలు ఓటమి భయం ఫలితం
- ఇదే ఆరంభం.. టీడీపీకి చారిత్రక గెలుపు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



**మంగళగిరి, ఆగష్టు 12(ఎల్లో సింగం):**
పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలు చారిత్రాత్మక మలుపు తీసుకున్నాయని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా నేడు మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దాదాపు 30 ఏళ్ల తర్వాత ఈ రెండు ప్రాంతాల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగడం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన పరిణామంగా నిలిచింది. గతంలో నామినేషన్ వేయాలన్నా ప్రాణభయం ఉండగా, ఈసారి ప్రజలు స్వేచ్ఛగా పోటీ చేసే పరిస్థితి ఏర్పడింది. పులివెందుల 11, ఒంటిమిట్టలో 11 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నంబర్ వైసీపీ 'లక్కీ నంబర్'. వాస్తవానికి ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయడానికి ముందుకు రావడమే నిజమైన విజయమన్నారు. ఈ ఎన్నికల్లో ఏ ఒక్క ఓటరుపై కూడా భయభ్రాంతులు లేవని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. వైసీపీ నేతలు ఎన్నికల కమిషనర్ టీడీపీకి అనుకూలంగా వ్యవహరిస్తుందని, పోలీసులు వైసీపీ నేతలపై దౌర్జన్యం చేస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని వైసీపీ ప్రభుత్వంలో నియమించినవారేనని గమనించాలన్నారు. ఓటమి భయంతో వైసీపీ తప్పుడు ఆరోపణలు చేస్తోందని, ఎన్నికలు పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగాయన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఇది ఆరంభం మాత్రమేనని, ఈ జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపొంది చరిత్ర సృష్టించబోతుందని  అన్నారు.

# విజన్ ఉంది.. యాక్షన్ మీది!

## - యంగ్ ప్రొఫెషనల్స్ సమావేశంలో సీఎం చంద్రబాబు

- **చీకటి నుంచి చైతన్యదిశగా.. యువత చేతుల్లో అభివృద్ధి**
- **స్వర్ణాంధ్ర విజన్ 2047 - యువత చేతుల్లో రేపటి రాష్ట్రము**
- **యంగ్ ప్రొఫెషనల్స్ = విజన్ + మిషన్**
- **నియోజకవర్గమే ప్లాన్.. యువతే ప్లానర్**
- **స్వచ్ఛమైన లక్ష్యాలు, సమగ్ర అభివృద్ధికి పునాది**
- **చదువు, చొరవ, చిత్తశుద్ధితో చరిత్ర సృష్టించండి**
- **ప్రజలతో కలిసి - ప్రభుత్వానికి తోడుగా మారండి**
- **నాయకుడి మార్గదర్శనంతో యువ శక్తికి దిక్సూచి**
- **విజన్ 2020 నుంచి స్వర్ణాంధ్ర 2047 దిశగా ప్రయాణం**
- **సెమీకండక్టర్ యూనిట్ - టెక్నాలజీ ఏపీలోకి అడుగుపెడుతోంది**
- **ప్రతి అడుగూ ప్లాన్‌తో వేసితే... అభివృద్ధే గమ్యం**



**అమరావతి, ఆగస్టు 12(ఎల్లో సింగం):** విద్యుత్ లేని ఊరు నుంచి వచ్చాను.. ఉమ్మడి రాష్ట్రంలోనే విద్యుత్ సంస్కరణలు తెచ్చానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. నిత్య విద్యార్థిగా ఉంటూ.. అభివృద్ధి గురించి నిరంతరం ఆలోచించడం వల్లే ఇది సాధ్యమైందని ముఖ్యమంత్రి వివరించారు. నియోజకవర్గాల వారీ సమగ్రాభివృద్ధిపై దృష్టి సారించిన ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి పీజీ చేసిన ఒక యంగ్ ప్రొఫెషనల్ ను నియమిచింది. స్వర్ణాంధ్ర విజన్-2047లో భాగంగా రూపొందించిన నియోజకవర్గాల వారీ విజన్ డాక్యుమెంట్లకు అనుగుణంగా పనిచేసేందుకు నియమితులైన ఈ యంగ్ ప్రొఫెషనల్స్ కు ప్రణాళిక శాఖ వారం రోజుల పాటు శిక్షణ ఇచ్చింది. మంగళవారం సచివాలంయలోని ఐదో బ్లాకులో శిక్షణ ముగించుకున్న యంగ్ ప్రొఫెషనల్స్ తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో యంగ్ ప్రొఫెషనల్స్ కు సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.."నియోజకవర్గానికో యంగ్ ప్రొఫెషనల్ నియమించడం కొత్త విధానం. నేను తొలిసారి సీఎం కాగానే ప్రాధాన్యతాంశాలను గుర్తించి.. దానికి అనుగుణంగా ప్లానింగ్ చేసుకున్నాను. యంగ్ ప్రొఫెషనల్స్ కూడా వారికి కేటాయించిన నియోజకవర్గాల అభివృద్ధికి ప్రాధాన్యతాంశాలను గుర్తించాలి. స్థానికంగా ఉండే ఎమ్మెల్యే సహా మిగిలిన వారితో సంప్రదింపులు జరిపి నియోజకవర్గాల అభివృద్ధికి కచ్చితంగా ప్లానింగ్ చేసుకోవాలి. నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికకు అనుగుణంగా పనిచేస్తే... సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రజలకు ఏది మంచిదో చెప్పాలి.. సరైన విధానాలు అవలంభించకపోతే ఎలాంటి పరిణామాలు వస్తాయో ప్రజలకు యంగ్ ప్రొఫెషనల్స్ వివరించాలి. ఎక్కడెక్కడ ఏయే సమస్యలు వస్తాయనే అంశంపైనా ముందుగా అంచనాలు వేయగలగాలి. ఈ ఏడాది వర్షపాతం చాలా తక్కువగా ఉంది.. అయినా ముందు చూపుతో నీటిని సద్వినియోగం చేసుకుని రిజర్వాయర్లను నింపాం. రికార్డు సమయంలో హంద్రీ-నీవా కాల్వల వెడల్పు పనులు పూర్తి చేసి.. నీటిని విడుదల చేశాం. ఫలితంగా రాయలసీమ సహా అన్ని ప్రాజెక్టుల్లో నీళ్లు సమృద్ధిగా ఉన్నాయి. రాష్ట్రంలోని మొత్తం ప్రాజెక్టులకున్న కెపాసిటీలో 80 శాతం మేర నీటిని నిల్వ చేసుకోగలిగాం. దీని వల్ల భూగర్భ జలాలు పెరిగాయి." అని సీఎం చెప్పారు.

### నియోజకవర్గ బలాలను గుర్తించండి

ప్రతి నియోజకవర్గానికీ ఓ బలం ఉంటుంది. అభివృద్ధికి దోహదపడే సహజ వనరులు ఉంటాయి. అలాంటి వాటిని యంగ్ ప్రొఫెషనల్స్ గుర్తించి.. అధ్యయనం చేయాలి. ఆ వనరుల ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కావాల్సిన చర్యలన్నీ మేం చేపడుతున్నాం. రాష్ట్రంలోని రోడ్ల నిర్మాణం కోసం పెద్ద ఎత్తున ఖర్చు పెడుతున్నాం.. పాత్ హోల్స్ నిమిత్తమే రూ.1000 కోట్లు ఖర్చు పెట్టాం. జాతీయ రహదారులను పెద్ద ఎత్తున నిర్మిస్తున్నాం.. ఏపీలో రోడ్లు అమెరికా స్థాయిలో ఉంటాయని నితిన్ గడ్కరీ చూడా చెప్పారు. విద్యుత్ రంగంలో గ్రీన్ ఎనర్జీకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. టెక్నాలజీని అన్ని రంగాల్లో వినియోగించుకుంటున్నాం. రాష్ట్ర సమగ్ర, సుస్థిరాభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాం. ఇలా జరుగుతున్న అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలను యంగ్ ప్రొఫెషనల్స్ నిరంతరం చూసుకుంటూ ఉండాలి. యంగ్ ప్రొఫెషనల్సుకు ఇదో అద్భుతమైన అవకాశం.. మంచి అనుభవం కూడా వస్తుంది. ఇన్నాళ్లు సీఎంగా పని చేసిన నాకు ఎంత అనుభవం వచ్చిందో... మీకూ అంతే అనుభవం వస్తుంది. యంగ్ ప్రొఫెషనల్స్ గా విధులు చేరాక.. ఇబ్బందులూ ఎదురవుతాయి.. ప్రజా ప్రతినిధులను అధికారులను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. సరైన సమాచారం మీ దగ్గర లేకుంటే.. మిమ్మల్ని పరిగణనలోకి తీసుకోరు. అందుకే ప్రతి అంశాన్ని అధ్యయనం చేయండి.. అప్డేట్ అవ్వండి. మిమ్మల్ని మీరు నిరూపించుకునేందుకు... అభివృద్ధి కోసం మీరు చేసే ఆలోచనలను అమలు చేయడానికి ఆకాశమే హద్దు అని యంగ్ ప్రొఫెషనల్స్ గుర్తించాలి." అని ముఖ్యమంత్రి అన్నారు.

### మనసు పెట్టి పని చేయండి... విజయం మీతోనే ఉంటుంది

"ప్రతి ఒక్కరూ నిత్య విద్యార్థిగా ఉండాలి. వినూత్నంగా ఆలోచనలు చేయాలి. ఏదో ఉద్యోగం మాదిరిగా విధులు నిర్వహించవద్దు. మనసు పెట్టి పనిచేస్తే మీకూ ఉపయోగం... నియోజకవర్గానికి ఉపయోగం. 1995లో సంస్కరణలు వచ్చినప్పుడు నేర్చుకుని.. తెలుసుకుని.. అధ్యయనం చేసి.. మనకు అన్వయించుకున్నాం కాబట్టే అభివృద్ధి సాధించగలిగాం. ప్రపంచంలో తెలుగు వారికి ప్రత్యేక స్థానం ఉండేలా చేయగలిగాం. అప్పట్లో సంస్కరణల గురించి మాట్లాడితేనే.. పేదలకు వ్యతిరేకమనే భావన ఉండేది. కానీ సంపద సృష్టిస్తే సంక్షేమం చేసి పేదలకు పంచవచ్చని నమ్మి సంస్కరణలు అమలు చేశాం. విజన్ అంటే ఏమిటో ఇప్పుడు కొందరికి అర్థమవుతోంది.. నేను విజన్ 2020 పెట్టినప్పుడు చాలా మంది విమర్శించారు. నేను రూపొందించిన విజన్ 2020 హైదరాబాద్ విషయంలో 100 శాతం నిజమైంది. సంపద సృష్టి చేయడమే కాకుండా.. పేదలకు ఎంత వరకు లబ్ది చేకూర్చగలిగామనేది కూడా విజన్ డాక్యుమెంటులో భాగమే. ప్రభుత్వం అప్పచెప్పిన బాధ్యత కొత్తగా ఉందని.. ఒత్తిడిగా ఉందని యంగ్ ప్రొఫెషనల్స్ భావించకూడదు. కష్టంతో కాకుండా.. ఇష్టంతో పని చేయండి. నియోజకవర్గంలో 9 మంది సభ్యులతో కలిసి యంగ్ ప్రొఫెషనల్స్ పని చేయాలి.. అందర్నీ సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. క్షేత్రస్థాయికి వెళ్లిన యంగ్ ప్రొఫెషనల్స్ ప్రభుత్వానికి.. నాకూ బలంగా ఉండాలి. మీ సత్తా ఏంటో నిరూపించాలి. సీఎం మంచి వాళ్లను తమ నియోజకవర్గానికి పంపించారని ప్రతి ఒక్కరూ అనుకోవాలి. మీరు మంచి పేరు తెచ్చుకోండి.. నాకూ మంచి పేరు తీసుకురండి. ఇవాళే ఓ డెవలప్మెంట్ జరిగింది. ఏపీకి సెమీకండక్టర్ యూనిట్ ను కేంద్రం కేటాయించింది. ఇది మంచి పరిణామం. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ ఎకో సిస్టం ఏర్పడడానికి కేంద్రం తీసుకున్న నిర్ణయం దొహదపడుంది." అని సీఎం చంద్రబాబు చెప్పారు. శిక్షణ ముగించుకున్న 175 యంగ్ ప్రొఫెషనల్స్ కు ప్రణాళిక శాఖ నియామక పత్రాలు అందచేసింది. ఈ కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్, పీ4 ఫౌండేషన్ వైఎస్ ఛైర్మన్ కుటుంబరావు, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





# వసతిలో నాణ్యత - విద్యలో పరిపూర్ణత

## విద్యార్థి సంక్షేమమే లక్ష్యం

- హాస్టల్స్‌కు ?300 కోట్లు
- ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు అదనపు సదుపాయాలు
- తల్లిదండ్రుల్లో నమ్మకం పెంచాలి ఉత్తమ ప్రతిభకు సత్కారం
- మంచి భోజనానికి కట్టుబాటు
- నూతన భవనాలకు కేంద్ర సహకారం
- వార్డెన్ల సమస్యల పరిష్కారానికి చర్యలు
- వర్క్‌షాప్‌లు -మార్గదర్శక మార్పులకు ప్రారంభం

అమరావతి/ విజయవాడ, (ఎల్లో సింగం)
కూటమి ఏడాది పాలనలోనే సాంఘిక సంక్షేమ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రీజనల్ కాన్ఫరెన్స్ ను మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.... వసతి గృహాల మరమత్తుల నిమిత్తం రూ. 143 కోట్లు, నూతనంగా నిర్మించే హాస్టల్ భవనాలకు రూ. 100 కోట్లకు పైగా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి దాదాపు రూ. 50 కోట్లు విడుదల చేయడం జరిందన్నారు. మొత్తంగా దాదాపు రూ. 300 కోట్లు హాస్టల్స్ కు కేటాయించామని తెలిపారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే వసతుల మెరుగుపై దృష్టి సారించామని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో అహ్లాదకరంగా ఉంటూ చదువుపై దృష్టి నిలిపేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో నూతనంగా హాస్టల్ భవనాలు నిర్మాణాలు చేపడుతున్నామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో మెనూలో నాణ్యమైన బియ్యం అందిస్తున్నాము. ఈ ఏడాది నుండి పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు కార్పెట్, టవల్స్, బెడ్ షీట్స్ కూడా అందిస్తున్నామన్నారు. ఇంటర్ లో, పదవ తరగతిలో గణనీయమైన మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించుకున్న విషయం విదితమే అని అన్నారు. మెరుగైన మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సత్కరించుకోవడం వల్ల విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీతత్వం అలవడటంతో పాటు ఉత్తీర్ణత శాతం పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయికి చేర్చడానికి రీజనల్ వర్క్ షాపు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్ అందిస్తామన్న నమ్మకం తల్లితండ్రుల్లో కల్పించడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. హాస్టల్ లో ఉంటున్న విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, మంచి భోజనం ఏర్పాటు చేయాలని, వసతి సౌకర్యాలు బాగుండాలని ఆదేశించారు. రీజనల్ కాన్ఫరెన్స్ ల ఏర్పాటు లో భాగంగా మొదటగా విజయవాడలో, అటుపై విశాఖపట్నం, తిరుపతి లలో కూడా రీజనల్ వర్క్ షాపులు త్వరలో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. వర్క్ షాపులో వార్డెన్లు తెలిపిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సెక్రటరీ ఎంఎం నాయక్, డైరక్టర్ లావణ్య వేణి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్ టీ ఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు చెందిన హాస్టల్ వార్డెన్లు, అధికారులు పాల్గొన్నారు.






## ముఖ్యమంత్రి రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం పోలవరం పనులు

-500 మీటర్లు పూర్తైన గ్యాప్-2 డయాఫ్రం వాల్ నిర్మాణం.

-మూడు ట్రెంచ్ కట్టర్లు, గ్రాబర్లతో పనులు.

-2025 డిసెంబర్ కి పూర్తి చేసేలా జరుగుతొన్న పనులు



అమరావతి ఆగస్టు 12(ఎల్లో సింగం)
గత ప్రభుత్వం ముంచేసిన పోలవరం ప్రాజెక్టు పనులను గాడిలో పెట్టి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు షెడ్యూల్ విడుదల చేశారని, ఆయన విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. ప్రాజెక్టు పనుల్లో కీలకమైన గ్యాప్-2 డయా ఫ్రంవాల్ ను 1396 మీటర్ల పొడవున నిర్మించాల్సి ఉండగా మంగళవారం నాటికి 500 మీటర్ల పొడవున నిర్మాణ పనులు పూర్తి చేశామని స్పష్టం చేశారు. మూడు ట్రెంచ్ కట్టర్లు, మూడు గ్రాబర్లతో గ్యాప్-2 డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన చెప్పారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేసేలా, అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. వరదల సమయంలో సైతం డివాటరింగ్ చేస్తూ శరవేగంగా పనులు జరుగుతున్నాయని, ఎగువ కాఫర్ డ్యాంను బలోపేతం చేసేలా నిర్మిస్తున్న బట్రస్ డ్యాం నిర్మాణ పనులు సైతం 90శాతంకు పైగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన చారిత్రక తప్పిదాన్ని చక్క దిద్దామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకొచ్చేలా చురుకుగా పనులు జరుగుతున్నాయని తెలిపారు.

## కృష్ణా పరీవాహక ప్రాంతాల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలి

విజయవాడ, (ఎల్లో సింగం)
వర్షాలతో పాటు పైనుంచి కృష్ణాకు వరద నీరు పోటెత్తే అవకాశం ఉండటంతో ప్రకాశం బ్యారేజీకి ఎగువ, దిగువ ప్రాంతాల్లో 24/7 అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని.. ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టర్ లక్ష్మీశ.. ఆర్‌డీవోలతో పాటు ఇరిగేషన్, రెవెన్యూ, వీఎంసీ తదితర విభాగాల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వచ్చే రెండుమూడు రోజుల పాటు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరికలతో పాటు ఎగువ నుంచి ప్రకాశం బ్యారేజీకి వరద పోటెత్తి క్రమేణా 4-5 లక్షల క్యూసెక్కులకు కూడా చేరుకునే అవకాశం ఉన్నందున, ముందు జాగ్రత్తగా నదీ పరిసర ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. నదివైపు వెళ్లకుండా హెచ్చరికల బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని.. ముఖ్యంగా పిల్లల్ని, పశువులను నదివైపు వెళ్లకుండా చూడాలన్నారు. నదిలో చేపల వేటకు వెళ్లకుండా మత్స్యకార గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. వెలగలేరు రెగ్యులేటర్ వద్ద పరిస్థితి నిరంతర



పర్యవేక్షణకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా నదిలో ఈతకు వెళ్లకుండా, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానికంగా అనౌన్స్‌మెంట్లు చేయించాలని స్పష్టం చేశారు. 91549 70454 నంబరుతో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌ను క్రియాశీలం చేయాలని, అన్ని సౌకర్యాలతో పునరావాస శిబిరాలను కూడా సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

## ఆశా వర్కర్లకు గ్రాట్యుటీ మంజూరు

-రూ.645 కోట్ల మేరకు లబ్దిపొందనున్న ఆశాలు

-దేశంలోనే ఆశాలకు గ్రాట్యుటీ చెల్లిస్తున్న మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

-ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

అమరావతి, (ఎల్లో సింగం)
దీర్ఘ కాలంగా ఆశా వర్కర్లు చేస్తున్న కొన్ని ప్రధాన డిమాండ్లను అంగీకరిస్తూ రాష్ట్రప్రభుత్వం మంగళవారంనాడు ఆదేశాలు జారీ చేసింది. వారికి గ్రాట్యుటీ చెల్లించడంతో పాటు 6 నెలల పాటు ప్రసూతి సెలవుల మంజూరు మరియు పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

**ఆరోగ్య సేవకులకు గ్రాట్యుటీ చెల్లిస్తున్న మొదటి రాష్ట్రం**

ఆశాలు పనిచేసిన కాలానికి సంవత్సరానికి రూ.5,000 చొప్పున గరిష్టంగా పదవీ విరమణ చేసే ప్రతి ఆశాకు రూ.1, 50,000 చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా 43,000 మంది ఆశా వర్కర్లు గ్రామ స్థాయిలో వివిధ వైద్యారోగ్య పథకాల కింద సేవలందిస్తున్నారు. ప్రభుత్వ అంగీకారం మేరకు వీరందరికీ గ్రాట్యుటీ చెల్లించడానికి మొత్తం రూ.645 కోట్లు ఖర్చవుతుంది. ఆశాలకు ఈ విధంగా గ్రాట్యుటీ చెల్లిస్తున్న మొదటి ప్రభుత్వ అంగీకారం మేరకు వీరందరికీ గ్రాట్యుటీ చెల్లించడానికి మొత్తం రూ.645 కోట్లు ఖర్చవుతుంది. ఆశాలకు ఈ విధంగా గ్రాట్యుటీ చెల్లిస్తున్న మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని ఉన్నతాధికారులు తెలియజేశారు.

**ప్రభుత్వం ఆమోదించిన ఇతర డిమాండ్లు**

ఒక్కో ప్రసవానికి 6 నెలలు చొప్పున మొదటి 2 ప్రసవాలకు వేతనాలతో కూడిన సెలవు మంజూరు చేయడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. దీంతోపాటు ఆరోగ్య సహాయకుల పదవీ విరమణ వయసును ప్రస్తుత 60 ఏళ్లనుండి 62 ఏళ్లకు పెంచడానికి రాష్ట్రప్రభుత్వం సమ్మతించిందని తెలియజేస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు నేడు ఆదేశాలను జారీ చేశారు.ఆర్థిక భారంతో కూడినప్పటికీ ఆశా వర్కర్ల ప్రధాన డిమాండ్లను ఆమోదించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. మొదటి 2 ప్రసవాలకు వేతనాలతో కూడిన సెలవు మంజూరు చేయడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. దీంతోపాటు ఆరోగ్య సహాయకుల పదవీ విరమణ వయసును ప్రస్తుత 60 ఏళ్లనుండి 62 ఏళ్లకు పెంచడానికి రాష్ట్రప్రభుత్వం సమ్మతించిందని తెలియజేస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు నేడు ఆదేశాలను జారీ చేశారు.ఆర్థిక భారంతో ఆశా వర్కర్ల ప్రధాన డిమాండ్లను ఆమోదించినందుకు ముఖ్యమంత్రి వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

# రామచంద్రపురంలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన

## సినీనటులు నారా రోహిత్, రాష్ట్ర మంత్రి సుభాష్

### సంక్షేమ పథకాలకు ఆద్యుడు నందమూరి తారకరామారావు ,సినీ నటుడు నారా రోహిత్, మంత్రి సుభాష్

రామచంద్రపురం, ఆగస్టు 12: (ఎల్లో సింగం)
తెలుగు ప్రజల గుండెచప్పుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ప్రముఖ సినీ నటులు, యువ నాయకులు నారా రోహిత్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ లు మంగళవారం ఆవిష్కరించారు. రామచంద్రపురం బైపాస్ రోడ్డు సెంటర్లో పసలపూడి వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం గారు సుమారు తొమ్మిది లక్షలు వెచ్చించి ఈ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆవిష్కరణ అనంతరం నారా రోహిత్ పార్టీ నాయకుల నుద్దేశించి మాట్లాడుతూ తెలుగు ప్రజల కీర్తిని ప్రపంచ నలు దిశలా వ్యాపింపజేసిన నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహం ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పరిపాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే రాష్ట్రంలో కూటమి పాలన సాగుతుందని అన్నారు.పరిపాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే రాష్ట్రంలో కూటమి పాలన సాగుతుందని అన్నారు.ఎన్టీఆర్ ఆశయాలను అమలు చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు మంచి పరిపాలన అందిస్తున్నారన్నారు. రామచంద్రపురంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీను స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తెచ్చి రికార్డు సృష్టించిన మహానేతగా అభివర్ణించారు. తెలుగు ప్రజల ఆరాధ్య నటుడిగా, అన్ని రకాల పాత్రలు పోషించిన మహానటుడుగా కీర్తింపబడ్డారన్నారు. కిలో రెండు రూపాయలు పథకం, పేదలకు పింఛన్ వంటి పథకాలను ప్రవేశ పెట్టి రాష్ట్ర పాలనలో అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టి తెలుగు జాతి ఖ్యాతిని చాటి చెప్పిన మహనీయుడు నందమూరిఅనేక సంస్కరణలు ప్రవేశ పెట్టి తెలుగు జాతి ఖ్యాతిని చాటి చెప్పిన మహనీయుడు నందమూరితారక రామారావు అని, ఆయన చేసిన సేవలు చిరకాలం నిలిచి పోతా యన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, గంధం పల్లంరాజు, కూటమి పార్టీ నాయకులు, మహిళానాయకులు, అభిమా నులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అనం తరం నారా రోహిత్‌ను, మంత్రి సుభాష్ ను, శిల్పి వడయార్ ను కూటమి నాయకులుసత్యం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.



# స్వాతంత్ర్య పోరాటంలో ఉర్దూ భాష పాత్ర" పై పోటీలు

**- రాష్ట్రంలోని 10వ తరగతి ఉర్దూ విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు**

**- 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 13,14తేదీలలో నిర్వహణకు ఏర్పాట్లు**

**- రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**

అమరావతి ఆగస్టు 12(ఎల్లో సింగం)

లి"భారత స్వాతంత్ర్య పోరాటంలో ఉర్దూ భాష పాత్ర" అనే అంశంపై రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలల్లో వ్యాస రచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఆగస్టు 15వ తేదీ 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులకు పోటీలను నిర్వహిస్తున్నట్లు మంగళవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. ఏపీ ఉర్దూ అకాడమీ నేతృత్వంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ, విద్యా శాఖల సంయుక్త నిర్వహణలో భారత స్వాతంత్ర పోరాటంలో ఉర్దూ భాష పాత్ర అంశంపై పోటీలను 13,14 వ తేదీలలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయా జిల్లాల మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులను నోడల్ అధికారులుగా నియమించి పర్యవేక్షణకు ఏర్పాట్లు చేశామన్నారు. రాష్ట్ర రెండవ అధికారిక భాష ఉర్దూను ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి మైనారిటీ సంక్షేమ శాఖ అమలు చేస్తున్న కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల నిర్వహణతో భాష అభివృద్ధి చెందడమే కాకుండా, ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులలో దేశభక్తి భావాలు కూడా పెంపొందు తాయని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. కుల, మత, ప్రాంతీయ, భాషా భేదాలకు అతీతంగా నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛను స్వాతంత్రోద్యమంలో భారతీయుల ఐక్యతతో కూడిన పోరాటాలే మనందరికీ స్వతంత్ర ఫలాలను అందించాయన్నారు. ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో ఉర్దూ భాష పాత్ర పై వ్యాసరచన, వక్తృత్వపోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు



మొదటి, రెండవ, మూడవ బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని మైనారిటీ శాఖ మంత్రి

# రైతు సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వం

**- వెల్లడించిన తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ**

**- తణుకులో రైతు సంబరాల్లో భారీ ట్రాక్టర్ల ర్యాలీ**

**- 200 పైగా ట్రాక్టర్లతో రైతులు భారీ ప్రదర్శన**

రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసినట్లు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ చెప్పారు. రైతు సంబరాల్లో భాగంగా దాదాపు 200 పైగా ట్రాక్టర్లు ర్యాలీగా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతా పూర్వకంగా అభినందనలు తెలియజేస్తూ మంగళవారం తణుకులో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే రాధాకృష్ణ స్వయంగా ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తూ స్థానిక ఎన్టీఆర్ పార్కు నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం, ఎన్ఎస్‌సీ బోస్ రోడ్డు, వేల్పూరు రోడ్డు, రైల్వేస్టేషన్ రోడ్డు, ఆపిల్ ఆసుపత్రి, రాష్ట్రపతిరోడ్డు, వెంకటేశ్వర థియేటర్ సెంటర్ మీదుగా నరేంద్ర సెంటర్‌కు చేరుకుంది. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా చంద్రబాబునాయుడు రైతులకు ఇచ్చిన సుఖీభవ పథకంలో తణుకు నియోజకవర్గంలోని 16,500 మంది రైతులకు రూ. 11.50 కోట్లు వారి ఖాతాల్లో రూ. 7 వేలు చొప్పు జమ చేసినట్లు గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం బకాయిలు పెట్టి వెళ్లిపోయిన రూ. 1600 కోట్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించినట్లు తెలిపారు. గత అయిదేళ్ల కాలంలో సాగునీటి వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఒక క్రమ పద్ధతిలో రైతులకు ఇబ్బందులకు రానీయకుండా నీటి సంఘాలను నియమించుకున్నట్లు తెలిపారు. కాలువల్లో, డ్రైనేజీల్లో పేరుకుపోయిన తూడు తొలగించిచడానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సార్వా, దాళ్వాలో రైతులకు ఇబ్బందులు రాకుండా వారికి ఇష్టమైన చోట ధాన్యం విక్రయించుకునే వెసులుబాటు కల్పించామన్నారు. 24 నుంచి 48 గంటల్లో వారి ఖాతాల్లో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఎన్ఆర్‌జీఎస్ నిధులతో రైతులకు గోకులం షెడ్లు నిర్మించామన్నారు. రైతులకు కావాల్సిన అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు వారి కోసం ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించినట్లు చెప్పారు. రైతులకు చెల్లించాల్సి బీమాను సైతం చెల్లించకుండా గత ప్రభుత్వ హయాంలో జగన్‌మోహన్‌రెడ్డి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. గోనె సంచులు అడిగిన రైతులను సైతం పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్న




కారుమూరిగత ప్రభుత్వ హయాంలో జగన్‌మోహన్‌రెడ్డి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. గోనె సంచులు అడిగిన రైతులను సైతం పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్న కారుమూరి వెంకటనాగేశ్వరరావు అవహేళన చేశారని గుర్తు చేశారు. ధాన్యం డబ్బులు చెల్లించలేదని అడిగిన రైతులను సైతం ఎర్రిపప్ప అంటూ దుర్భాషలాడినట్లు చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడిన రైతులకు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఈ అరెస్టులు చూసి.. వాగిన నోళ్లు మూగబోయాయా..?

- అస్రా ఆప్టికల్స్ పై దాడి చేసింది నా మనుషులేనన్నారు
- ఓ నాయకుడు యూట్యూబ్ ఛానల్స్ ద్వారా దుష్ప్రచారం చేస్తున్నాడు
- ఇక నుంచి చిల్లర మాటలు, చిల్లర రాజకీయాలను సహించను
- త్వరలోనే అన్ని ఆధారాలతో వారి కుట్రలను బయటపెడుతాను
- బాధితులెవరైనా సరే నా వద్దకు వస్తే న్యాయం చేస్తాం
- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వార్నింగ్

అనంతపురం (ఎల్లో సింగం)

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా.. దానిని నాకు ఆపాదిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని.. ఇక నుంచి వాటిని సహించేది లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వార్నింగ్ ఇచ్చారు. మూడు రోజుల క్రితం నగరంలోని సాయినగర్ 6వ క్రాస్ లో అస్రా ఆప్టికల్స్ పై దాడి చేసింది నా మనుషులేనని, నేనే చేయంచానని కొందరు పనిగట్టుకుని ప్రచారం చేశారన్నారు. అయితే ఇప్పుడు పోలీసులు అసలైన నిందితులను అరెస్ట్ చేశారన్నారు. వీరిలో ఏ ఒ?క్కరు అర్బన్ నియోజకవర్గానికి చెందిన వారు కాదని.. వారు నా అనుచరులు కాదని.. కనీసం నాకు పరిచయం కూడా లేదన్నారు. సంఘటన జరిగిన వెంటనే నిష్పక్షపాతంగా విచారించి.. చర్యలు తీసుకోవాలని చెప్పామన్నారు. పోలీసులు కూడా వెంటనే స్పందించి దాడి చేసిన వారిని అరెస్ట్ చేశారన్నారు. మరి నిన్నటి వరకు నా పై దుష్ప్రచారం చేసిన వారు ఏం సమాధానం చెబుతారన్నారు. అస్రా ఆప్టికల్స్ స్థల వివాదంలో నేనున్నాని కూడా ప్రచారం చేశారన్నారు. కానీ ఇందులో మైనార్టీ కుటుంబసభ్యులు కూడా ఎమ్మెల్యేకు సంబంధం లేదని చెప్పినా.. కొందరు వ్యక్తులు పదే పదే దుష్ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు ఆ నోళ్లన్నీ మూగబోయాయా అంటూ నిలదీశారు. మా పార్టీకి చెందిన ఒక నాయకుడు రెండు మూడు యూట్యూబ్ ఛానల్స్ ద్వారా ప్రతి నిత్యం విషం చిమ్ముతున్నారన్నారు. ఇది నా ప్రతిష్టకే కాకుండా పార్టీ ప్రతిష్టకు కూడా భంగం కలిగేలా ఉన్నాయన్నారు. ఏ చిన్న వివాదం జరిగినా ఎమ్మెల్యే మనుషులు అంటూ ఆరోపణలు చేస్తున్నారని.. దీని వెనుక ఎవరున్నారో నాకు తెలుసునన్నారు. ఇక నుంచి ఈ చిల్లర మాటలు, చిల్లర రాజకీయాలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని దగ్గుపాటి హెచ్చరించారు. త్వరలోనే అన్ని ఆధారాలతో పార్టీ అధిష్టానంకి ఫిర్యాదు చేస్తానన్నారు. అస్రా ఆప్టికల్స్ స్థల వివాదంలో మైనార్టీ కుటుంబాన్ని త్వరలోనే కలిసి సమస్య గురించి చర్చిస్తానన్నారు. అనంతపురం నియోజకవర్గంలో గతంలో ఏ నాయకుడు సాధించని విధంగా భారీ మెజార్టీతో నాకు విజయం దక్కిందంటే.. దాని వెనుక మైనార్టీల పాత్ర ఎంతో ఉందన్నారు. నగరంలో మైనార్టీలకు చిన్న నష్టం జరిగినా సహించనన్నారు. కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పక్షపాతిగా ఉంటుందన్నారు.



ఎవరైనా సరే నా పేరు చెప్పి బెదిరించినా లేదా రాజకీయ ఒత్తిళ్లు చేసినా వెంటనే నా దృష్టికి తీసుకురావాలన్నారు. అలాంటి వారిపైన కఠిన చర్యలు తీసుకుంటానన్నారు. కచ్చితంగా బాధితుల పక్షాన నేను ఉంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం

### నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించడం అభినందనీయం

### చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వేమిరెడ్డి

నెల్లూరు నగరం ఆగస్టు 12 (ఎల్లో సింగం)

రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నాయి బ్రాహ్మణులను గుర్తించి వారికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించడం హర్షనీయమని వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా నాయి బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నర్తకి సెంటర్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ పాలాభిషేకం చేసి కూటమి ప్రభుత్వ అందిస్తున్న పథకాలను వివరించారు. ముఖ్యంగా నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం అభినందనీయమన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ




ముందుకు సాగుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణుల సంఘం నాయకులు టిడిపి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి బాధితులకు అండ



సీతంపేట/కురుపాం ఆగస్ట్ 12(ఎల్లో సింగం)

సిఎం సహాయ నిధి బాధితులకు అండగా నిలుస్తోందనిప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. కురుపాం గ్రామానికిచెందినబి.శివున్నాయుడు అనారోగ్యంతోబాధపడుతుండడంతో సిఎంసహాయ నిధి నుంచి రూ.48,079 మంజూరైంది. మంగళవారం గుమ్మలక్ష్మీపురంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బాధితులకు ఎమ్మెల్యేజగదీశ్వరి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో కురుపాం మండలం టిడిపికన్వీనర్ కొండయ్య, ఎఎంసి మాజీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, జనసేననియోజకవర్గ సమన్వయకర్త మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గోరంట్లలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

గోరంట్ల,:(ఎల్లో సింగం)

మనకు స్వాతంత్ర్యం సిద్ధించి దేశం ఆజాది కా అమృత్ మహోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా జాతీయ పతాకం త్రివర్ణ పతాకాన్ని చేత బట్టి " హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు,కూటమి నాయకులు, ప్రజలు, అధికారులు, వివిధ శాఖల అధికారులు,కార్మికులు, విద్యార్థులు జాతీయ జెండాలతో పట్టణం లోని వాసవీ మహల్ నుండి బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు, అలాగే దేశభక్తిని చాటుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరేంద్ర కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం, సంజయ్ కుమార్, మండల టీడీపీ కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి,మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, సర్పంచ్ సరోజ నాగే నాయక్,మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మీ నారాయణ, మైనార్టీ





నాయకులు షేక్ అజ్మతుల్లా, గిరిధర్ గౌడ్,వార్డు సభ్యులు నాగరాజు, బొట్టు శ్రీనివాసులు, వెంకట చలం, శంకర్ రెడ్డి,నాగరాజు యాదవ్, ముంతాజ్, అమానుల్లా, రఫీక్, కలిమ్ ఖాన్,నరేష్,శ్రీనివాసులు, రవి మోహన్, అశ్వర్థ రెడ్డి, వేణు, జయరామ్, శ్రీనివాసులు,చాకల రామచంద్ర,అమర్ నాథ్,రామాంజనేయులు, చాంద్ భాషా, రాజారెడ్డి, కురబ మహేంద్ర, గంగం పల్లి సుబహన్ తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పీసా చట్టంపై అవగాహన

సీతంపేట ఆగస్ట్ 12(ఎల్లో సింగం)

సీతంపేట మండలంలోనిమసామరెల్లి గ్రామంలో మంగళవారం షెడ్యూల్ప్రాంతాలు – షెడ్యూల్ ప్రాంతాల్లో పిసా చట్టం అమలుపై రిసోర్స్ పర్సన్పల్లా తిరునాధరావు అవగాహన కల్పించారు. షెడ్యూల్ ప్రాంతాల్లోక్షేత్రస్థాయి అవగాహన కల్పించాలన్నారు. పీసా పరిధిలో అనుమతులుతప్పనిసరిగా ఉండాలన్నారు షెడ్యూల్ ప్రాంతాలు – షెడ్యూల్ ప్రాంతాల్లోపిసా చట్టం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కొండపల్లిసత్యం, ఉప తహశీల్దార్ మల్లేశ్వరరావు, మండల



జనసేన అధ్యక్షులుమాండంగి విశ్వనాథం, కార్యదర్శి వినోద్, సర్పంచ్ బిడ్డిక సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 30 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సొంత భవనాల నిర్మాణం

### రూ.30 కోట్ల వ్యయంతో ఆమోదించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి, (ఎల్లో సింగం)

అద్దెభవనాల్లో సేవలందిస్తున్న 30 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు(యుపిహెచ్‌సిలు) సొంత భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో నూతన భవనానికి రూ.1 కోటి చొప్పున మొత్తం రూ.30 కోట్ల వ్యయంతో ఈ నిర్మాణ పనుల్ని చేపట్టడానికి వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు రాష్ట్రంలో మొత్తం 560 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సేవలందిస్తున్నాయి. వీటి వసతికి సంబంధించిన విషయాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులతో సమీక్షించి ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. మొత్తం 560 కేంద్రాల్లో 175 మునిసిపల్ భవనాల్లో కొనసాగుతున్నాయి. మరో 293 సొంత భవనాల్లో పనిచేస్తున్నాయి. నిర్మాణంలో ఉన్న మరో 62 భవనాలు ఈ ఏడాది చివరికి పూర్తవుతాయి. మిగిలిన 30 కేంద్రాలకు సొంత భవనాలను ఏర్పాటు చేసేందుకు రూ.30 కోట్ల వ్యయానికి మంత్రి ఆమోదం తెలిపారు. సొంత భవనాలను ఏర్పాటు చేసేందుకు రూ.30 కోట్ల వ్యయానికి మంత్రి ఆమోదం తెలిపారు.ఈ పనులు పూర్తయ్యే సరికి మొత్తం 560 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రభుత్వ భవనాల నుంచే సేవలందిస్తాయి.

**విశాఖపట్నంలో 4 కొత్త భవనాలు**

మంత్రి ఆమోదంతో రాష్ట్ర వ్యాప్తంగా 18 జిల్లాల్లో 30 యుపిహెచ్‌సిలకు నూతన భవనాలు నిర్మిస్తారు. ఇందులో విశాఖపట్నం నగరంలో 4 నూతన భవనాల నిర్మాణం జరుగుతుంది. ఏలూరు జిల్లాలో 3(ఏలూరు, జంగారెడ్డి గూడెం, చింతపల్లి), అనంతపురం జిల్లాలో 2(అనంతపురం, గుత్తి), కడప జిల్లాలో 2(కడప, బద్వేల్) చోట్ల కొత్త భవనాల నిర్మాణాన్ని చేపడతారు. వీటితో పాటు బొబ్బిలి, తణుకు, విజయవాడ, గొల్లప్రోలు( కాకినాడ జిల్లా) విజయవాడ,కానూరు, గుంటూరు, చిలకలూరిపేట, పొదిలి, కుప్పంలలో యుపిహెచ్‌సిలకు నూతన సొంత భవనాలు ఏర్పడనున్నాయి.

# రామ్ నగర్, నాయక్ నగర్లలో రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించండి

- ఢిల్లీలో రైల్వే మంత్రి సోమన్నకు ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి
- వాహనదారులు, ప్రజల సమస్యల్ని పరిష్కరించాలని కోరిన దగ్గుపాటి
- సానుకూలంగా స్పందించిన రైల్వేమంత్రి సోమన్న
- కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమార స్వామిని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం ఎల్లో సింగం ప్రతినిధి.....

అనంతపురం నగరంలోని రామ్ నగర్, నాయక్ నగర్ లోని రైల్వే లైన్ క్రాస్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జిలను నిర్మించాలని రైల్వే మంత్రి సోమన్నకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో పర్యటనలో భాగంగా రెండవ రోజు ఆయన రైల్వే మంత్రి సోమన్నను ఎంపీ అంబికా, సహచర ఎమ్మెల్యేలతో కలిసి దగ్గుపాటి కలిశారు. ఈ సందర్భంగా రామ్ నగర్, నాయక్ నగర్ లో రైల్వే లైన్ క్రాసింగ్ వద్ద ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వివరించారు. రామ్ నగర్ లో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించినప్పటికీ.. ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందన్నారు. సమీప కాలనీల ప్రజలు వెళ్లాలన్నా బ్రిడ్జి చుట్టి రావాల్సి వస్తోందని.. దీని వలన అదనంగా ట్రాఫిక్ సమస్య వస్తోందన్నారు. ప్రభుత్వాసుపత్రితో పాటు రామ్ నగర్, మారుతీ నగర్, అరవింద్ నగర్, కొవ్వూరు నగర్ వంటి ప్రాంతాలకు వెళ్లి వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకే ఇక్కడ అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తే.. ట్రాఫిక్ సమస్యతో పాటు ప్రజల ఇబ్బందులు కూడా తీరుతాయన్నారు. అలాగే నాయక్ నగర్ రైల్వే లైన్ క్రాసింగ్ వద్ద ఎలాంటి బ్రిడ్జి సౌకర్యం లేదన్నారు. ఇక్కడ ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఉండటం వలన.. గేటు పడిన ప్రతిసారి పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోతున్నాయన్నారు. దీని వలన ప్రజలు, వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. అందుకే ఈ రెండు అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణానికి అమోద ముద్ర వేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై రైల్వే మంత్రి సోమన్న సానుకూలంగా స్పందించారు. అన్ని అంశాలు రైల్వే అధికారుల ద్వారా నివేదిక తెప్పించుకుంటానని ఎమ్మెల్యే దగ్గుపాటికి హామీ ఇచ్చారు. అనంతరం కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిని కూడా ఎమ్మెల్యేఅనంతరం కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిని కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి కలిశారు. తదితర ఎమ్మెల్యేలతో కలిసి జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి చర్చించారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ ప్రాంతాలకు అత్యంత అనువుగా రవాణా మార్గం ఉందని.అత్యంత అనువుగా రవాణా మార్గం ఉందని... ఇక్కడ పరిశ్రమల స్థాపనకు భూములు కూడా ఎక్కువగా ఉన్నాయని వివరించారు. దీనిపై పరిశీలిస్తామని కేంద్ర మంత్రి కుమారస్వామి హామీ ఇచ్చారు.

# ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలి

## ఎమ్మెల్యే బేబినాయన

- బొబ్బిలి లో ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర
- జాతీయ జెండాతో ర్యాలీలో  పాల్గొన్న ఎమ్మెల్యే
- దేశభక్తి జ్వాలతో సాగిన 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి.....

స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తి చాటుకోవాలని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన  పిలుపునిచ్చారు. బొబ్బిలి పట్టణంలో మంగళవారం నిర్వహిం చిన హర్ ఘర్ తిరంగా యాత్ర ర్యాలీ కార్యక్రమా నికి  ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాలీని ఎమ్మె ల్యే బేబినాయన ప్రారం భించారు. స్థానిక అంబేద్కర్  విగ్రహం నుంచి వందేమాతరం నినాదంతో దక్షిణ దేవు డి జంక్షన్ వరకు  జాతీ య జెండాలతో ర్యాలీ లో  పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడు తూ దేశభక్తి, జాతీయ సమైక్యత భావాలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పాలనే ఉద్దేశ్యంతో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్ర మం రాష్ట్ర వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్ట్ 15) నాడు జిల్లాలో ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురవేసి దేశ సమైక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్%-%2047 సంకల్పానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ దేశం, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగా లను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పిం చాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.అనంత రం బీజేపీ విజయనగ రం జిల్లా కార్యదర్శి ముగడ అనిల్, కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు, పలు రాజకీ య పార్టీల నాయకులు, కార్యకర్తలు ఈ ర్యాలీలో పెద్దయెత్తున పాల్గొన్నా రు..

# యువతీ యువకులు జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి



వెంకటగిరి (విశ్వోదయ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల),

వెంకటగిరి  లో ఉన్న యువతీ యువకులు జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి అని కోరుగండ్ల రామకృష్ణ, ఎమ్మెల్యే, వెంకటగిరి నియోజకవర్గం వారు తెలియజేశారు. ప్రతి నియోజకవర్గంలోని యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని , అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, కోరుగండ్ల రామకృష్ణ, శాసనసభ్యులు, వెంకటగిరి నియోజకవర్గం వారి యొక్క సహాయ సహకారాలతో ఈరోజు జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని తెలిపారు.మంగళవారం వెంకటగిరి నియెజకవర్గం లోని విశ్వదయ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోరుగండ్ల రామకృష్ణ, శాసనసభ్యులు, వెంకటగిరి నియోజకవర్గం వారు జాబ్ మేళా ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈ జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోరుగండ్ల రామకృష్ణ, శాసనసభ్యులు, వెంకటగిరి నియోజకవర్గం, వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్లో 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో వెంకటగిరి నియోజకవర్గంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహించ బడుతుందని తెలియజేశారు.అలాగే జాబ్ మేళాను ఉద్దేశించి మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు జిల్లాలో ఉన్నటువంటి అన్ని ఇండస్ట్రీస్ వారితో మాట్లాడి అలాగే స్కిల్ డెవలప్మెంట్ వారితో కలిసి పెద్ద ఎత్తున జాబ్ మేళాలు నిర్వహించి ఎక్కువమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని దృఢ నిశ్చయంతో ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా శుభ సంతోషమని అలాగే వెంకటగిరి నియోజకవర్గం లో ఉన్న యువతకు ఉపాధి అవకాశాలకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించి అవకాశాలు కల్పించడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే చిన్న ఉద్యోగం, పెద్ద ఉద్యోగం అని చూడకుండా ప్రతి ఒక్కరు అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఈ మల్టీ నేషనల్ కంపెనీస్లో ఏదైతే అర్హతకు తగ్గ ఉద్యోగం వచ్చిందో దాని ద్వారా కంపెనీలో జాయిన్ అయి క్రమశిక్షణతో ఆత్మవిశ్వాసంతో రాణించి కుటుంబానికి ఆసరాగా ఉంటూ, కుటుంబంతో పాటు తిరుపతి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అదేవిధంగా జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారికి ఆఫర్ లెటర్స్, గౌరవ శాసనసభ్యులు వెంకటగిరి నియోజకవర్గం చేతులు మీద ఇప్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్. లోకనాథం,జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, డా ఎం.విజయ శేఖరం ప్రిన్సిపాల్, విశ్వోదయ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల , డా వై మాల్యాద్రి గారు, టిపిఓ , విశ్వదయ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల , మరియు లక్ష్మీ నరసింహ, ఎంపీడీవో, వెంకటగిరి మండలం, ఏపీ ఎస్ ఎస్ డి సి, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు మరియు మొదలగువారు పాల్గొన్నారు.

# పి 4 ద్వారా బంగారు కుటుంబాలుగా కృషి చేయాలి

### రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం





రంపచోడవరం ఆగస్టు 12( ఎల్లో సింగం ప్రతినిధి ):

మంగళవారం రంపచోడవరం సమీపంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ (వై టి సి) సమావేశపు హాలులో అన్ని మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలతో, అన్ని పంచాయతీలకు సంబంధించిన సచివాలయాల సిబ్బందితో  పి 4 బంగారు కుటుంబాలు గా తీర్చిదిద్దే విధంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్  శుభమ్ నొఖ్వాల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలో చాలామంది నిరుపేదవారు ఉన్నారని వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా  ప్రవేశపెట్టిన పి 4 బంగారు కుటుంబాలు ప్రోగ్రామ్ ను అందరూ కలిసికట్టుగా ముందుకు తీసుకు వెళ్లే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. పి 4  బంగారు కుటుంబాలు ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందని కుటుంబాలను గుర్తించి మీకు నచ్చిన కుటుంబాలను ఎంపిక చేసుకొని వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందించే విధంగా మనమందరం కృషి చేయాలని ఆయన అన్నారు. బాగా వెనుకబడిన కుటుంబాలలో చదువులోనూ, వైద్యంలోనూ, ఆర్థిక అభివృద్ధిలోనూ, గృహాలు లేని వారిని గుర్తించి మనతోపాటు ఇతరులను కూడా దత్తత తీసుకునే విధంగా  అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.  ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు టి. శ్రీనివాస్, విశ్వనాథ్, యం. బాపన్న దొర, కె.రాజీ, లక్ష్మణ్, యాదగిరి ఈశ్వరరావు, అన్ని పంచాయతీలకు సంబంధించిన సచివాలయాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు ని ఆహ్వానించిన యలగాల సుకానమ్మ



విజయవాడ ఎల్లో సింగం ఆగస్టు 12
ఈ నెల 18 మరియు19 తేదిలల్లో, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ బీసీ సంక్షేమ సంఘము జాతీయ స్థాయ హక్కులు సాధన కోసం ఢిల్లీలో ఏర్పాటు చేసిన, మహాధర్నా సెమినార్ రెండు రోజుల కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కేంద్ర మంత్రులు, రాజ్యసభ సభ్యులు, సభ్యులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు %ఎ%. నాగేశ్వరరావు యాదవ్ గారు, ఇంచార్జ్ యలగాల సుకానమ్మ యాదవ్ గారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని బిసి కండువ వేసి ఆహ్వానించడం జరిగింది, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ బీసీలను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామని భవిష్యత్తులోఇంకా ఆదుకుంటామని హామీ ఇచ్చారు, తెలుగుదేశం పార్టీకి బిసిలే వెన్నుముక అని, మిమ్మల్ని రాజ్యాధికారానికి చేస్తూ, ఇంక ఆర్థికంగా అభివృద్ధి చేయాలని ఆలోచనలు చేస్తూ ఉంటానని అన్నారు. తప్పకుండా రెండు రోజులు మద్దతు తెలియజేస్తాము అని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు %ఎ%,నాగేశ్వరావు యాదవ్ గారు, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి యలగాల సుకానమ్మయాదవ్ గారు,రాష్ట్ర సెక్రెటరీ జనరల్ బడబాగ్ని వేంకట రమణ రాజు గారు, రాష్ట్ర కన్వీనర్ తిరుమలేష్ గారు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నేశెట్టి లక్ష్మణరావు గారు, యువజన టౌన్ అధ్యక్షులు కుట్టి గారు. మరియు నాయకులు పాల్గొన్నారు.

## 'అన్నదాత సుఖీభవ" పథకాన్ని అమలు - రైతులు ఆనందం





విజయనగరం ఎల్లో సింగం న్యూస్
ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం "అన్నదాత సుఖీభవ" పథకాన్ని అమలు రైతులకు ఆర్థిక సహాయం అందించిన సందర్భంగా రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈరోజు రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ ని నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిధిగా శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు. మరియు రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి పాలవలస యశస్వి మరియు కూటమి పార్టీల శ్రేణులు, అదేవిధంగా రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా రాకోడు గ్రామంలో పంట పొలాల్లో భూమి పూజ చేసిన శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు తరువాత రైతులు చేస్తున్న ట్రాక్టర్ ర్యాలీని ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ జొన్నవలస, దుప్పాడ గ్రామాల మీదుగా వుడా కోలనీ, జిల్లా ఆసుపత్రి రోడ్డు, పోలీస్ బ్యారెక్స్ రోడ్డు, గూడ్స్ షెడ్, ఎమ్మార్వో కార్యాలయం మీదుగా %టూవీజ% కార్యాలయం వరకు నిర్వహించారు. తదుపరి విజయనగరం %టూవీజ% కార్యాలయంలో రైతులతో బహిరంగ "రైతు సంబర సభ"ను నిర్వహించారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి



మచిలీపట్నం ఎల్లో సింగం న్యూస్.
మచిలీపట్నం ఆంధ్ర హాస్పిటల్ లో కుమార్ అనే వ్యక్తికి (షుగర్ ఎక్కువగా ఉండటం వల్ల)కాలుకు సర్జరీ కోసం ఏ-పాజిటివ్ బ్లడ్ కావాలని రెండు యూనిట్స్ మన అవనిగడ్డ బ్లడ్ డోనర్స్ సంప్రదించగా ,,, గ్రూపులో పెట్టిన వెంటనే స్పందించి చల్లపల్లికిచెందిన %దీూచీూ% నరసిం హారావు ,(రిటైర్డ్ ఎంప్లాయ్)కస్తూరి శ్రీనివాసరావు ను సంప్రదించారు. వెంటనే స్పందించిన నరసింహారావు 45 వ సారి శ్రీనివాసరావు 24 వ సారి స్వచ్ఛంద రక్తదానం చేసేందుకు తక్షణమే అంగీకరించి మచిలీపట్నం వెళ్లి రక్తదానం చేశారు. గత కొన్నేళ్ళ నుంచి రక్తదానం పట్ల ప్రజల్లో నిత్యం అవగాహన కలిగిస్తూ తాను క్రమంతప్పకుండా మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తున్నామని రక్త దాతలు అన్నారు.. ఈ సందర్భంగా పేషంట్ బంధువులు మన అవనిగడ్డ బ్లడ్ డోనర్స్ తరపున ధన్యవాదములు..

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :
అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్స వ వేడుకలను మంగళ వారం బొబ్బిలి పట్టణం లో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథి గా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒమ్మి రమణ హాజరై ముందుగా జెండా ఆవి ష్కరణ చేశారు.ఈ సం దర్భంగా ఆయన మా ట్లాడుతూ ఉద్యమాల లో ఉద్భవించి, పోరాటా లలో రాటుదేలి సామ్య వాద సమాజ స్థాపన కో సం అవిరళ త్యాగాలతో ఉద్యమాన్ని నిర్మిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ అని అన్నా రు. ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న మాట్లాడు తూ మార్క్సిజం లెనిని జం తన ఊపిరిగా, శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా, సెక్యుల రిజాన్ని ప్రజాస్వామ్యా న్ని పరిరక్షించుకోవడం తో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబి స్తున్నటువంటి విద్యా వ్యతిరేక విధానాలపైన నిరంతరం విద్యార్థులను ఐక్యం చేస్తూ పోరాట సాగిస్తుందని. సంక్షేమ హాస్టల్లో మౌలిక సదుపాయాల కోసం. స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ సాధన కోసం. విద్య కాషాయకరణకు వ్యతిరేకంగా. ర్యాగింగ్ ఈ టీచింగ్కు వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ మిలిటెంట్ పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. బొబ్బిలిలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం కు ఒక సుదీర్ఘమైన చరిత్ర ఉం దని అన్నారు.ఈ కార్య క్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సుమన్ ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వి. శ్రావణ్ కుమార్, ఏఐఎ స్ఎఫ్ బొబ్బిలి డివిజన్ కమిటీ సభ్యులు భరత్ కుమార్. కిరణ్, వాసు, ప్రదీప్, దిలీప్ తదితరు లు పాల్గొన్నారు..

## వీధి కుక్కల గురించి ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి



చాలా బాధాకర విషయం అలాగే మన తుని టౌన్ పరిసర ప్రాంతాల్లో కూడా కుక్కలు చాలా పెరిగిపోయి ముఖ్యంగా తుని లో కూడా ఏ వీధిలో చూసిన మెయిన్ రోడ్ లో చూసిన ఆడవారే కాదు మగవారే కాదు స్కూల్ పిల్లలు స్కూల్ కి వెళ్ళినా కూడా ఇబ్బందికరంగా మారింది కుక్కలు ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా ఉంటున్నాయి రాత్రిపూట బైక్ మీద వెళ్లిన నడిచిన చాలా భయంకరంగా మారింది మన తుని టౌన్ పరిసర ప్రాంతాల్లో కూడా అలాగే ఉన్నాయి ఈ వీధి కుక్కల నుంచి ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటే చాలా బాగుంటుందని నా ఉద్దేశం ఏదైనా అర్జెంటుగా హాస్పిటల్ కి వెళ్ళాలి అన్న ముఖ్యంగా స్కూల్ పిల్లలు ఆడవారికి చాలా ఇబ్బందికరంగా మారింది కుక్కల వల్ల అత్యవసర పరిస్థితులు ఎక్కడికైనా వెళ్తే కుక్కలు గుంపులు గుంపులుగా ఉంటున్నాయి వెంటనే ప్రభుత్వం వారు కుక్కలు కుక్కలను అలాగే మార్కెట్లో ఆవులు ఎద్దులు కూడా ఎక్కువైపోయాయి వాటి నుండి ప్రజలకే కాదు బైకులు పార్కింగ్ చేస్తుంటే వాటినే పడగొట్టి సర్వనాశనం చేస్తున్నాయి వెంటనే ప్రభుత్వం వారు మున్సిపాలిటీ వారు ఇంలాంటి జరగకుండా చర్యలు తీసుకుంటే బాగుంటుందని కోరి ప్రార్థిస్తున్నాను అదే కాకుండా చిన్న పిల్లలు రోడ్డు మీద వెళ్లే వాళ్ళు మీద కుక్కలు దాడి చేస్తున్నాయి ఇది చాలా బాధాకర విషయం మొన్నే నేను చూస్తుండగా రామకృష్ణ కాలనీ మున్సిపాలిటీ వారు ఇంలాంటి జరగకుండా చర్యలు తీసుకుంటే బాగుంటుందని కోరి ప్రార్థిస్తున్నాను అదే కాకుండా చిన్న పిల్లలు రోడ్డు మీద వెళ్లే వాళ్ళు మీద కుక్కలు దాడి చేస్తున్నాయి ఇది చాలా బాధాకర విషయం మొన్నే నేను చూస్తుండగా రామకృష్ణ కాలనీ నుండి వస్తున్న కుర్రోడిని కుక్కల గుంపు వల్ల బెదిరిపోయి పక్కనున్న సైడ్ కాలనీ పడిపోయాడు స్కూల్ కి వెళ్లే కుర్రోడు ఇలాంటి జరగకుండా ఉండాలంటే వెంటనే ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను

## నులిపురుగుల నుండి రక్షణ కల్పిద్దాం



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :
ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగుల నుండి రక్షణ కల్పించా ల్సిన అవసరం ప్రతి వా రిపై ఉందని ఆరోగ్య ప ర్యవేక్షకులు పి.ప్రభావతి అన్నారు.మంగళవారం పాఠశాల విద్యార్థులకు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం లో భాగంగా పాఠశాల విద్యార్థులకు అల్బెన్డో జల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఏ ఎన్ ఎమ్ సిహెచ్ భవాని నిర్వహించారు. ఉపా ధ్యాయులు, కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు పాల్గొని విద్యార్థు లకు మాత్రలను వేశారు. విద్యార్థులు మాత్రలను నమలి మింగగా వైద్య సిబ్బంది కాచి చల్లార్చిన నీటిని విద్యార్థులకు అం దించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడు తూ నులిపురుగుల నుం డి రక్షణ పొందాలంటే వ్యక్తి గత పరిశుభ్రత ముఖ్యమన్నారు.చేతులు శుభ్ర పరచుకోవటం అలవాటుచేసుకోవాలన్నారు.బహిరంగ ప్రదేశా ల్లో మలవిసర్జన చేయ కూడదని, ఎప్పుడూ మ రుగుదొడ్డిని ఉపయోగిం చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎమ్ వేణు, ఎమ్ఎల్పీచ్ ఎన్ యోగిత, ఉపాధ్యా యులు జగదీశ్వరి, కృష్ణంనాయుడు,రమణ, ఆశాకార్యకర్త లక్ష్మీ పాల్గొన్నారు...

# ఆంధ్రప్రదేశ్ పర్యాటకరంగ అభివృద్ధికి సహకరించండి

- చిత్తూరు పార్లమెంటును టూరిజం హబుగా తీర్చిదిద్దండి
- లోక్ సభలో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- సర్వీస్ ప్రొవైడర్ (%జదీూౌ%) సామర్థ్యం పెంపొందించే వివరాలను కోరిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు
- సానుకూలంగా స్పందించి, వివరాలు వెల్లడించిన కేంద్ర పర్యాటక శాఖామంత్రి గజేంద్ర సింగ్ శఖావత్
- కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలిపిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ

**( ఢిల్లీ) చిత్తూరు ఆగస్టు 12/ఎల్లో సింగం**
ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని అదే సమయంలో చిత్తూరు పార్లమెంటును టూరిజం హబ్ గా తీర్చిదిద్దాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పార్లమెంట్ సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ సర్వీసు ప్రొవైడర్ల సామర్థ్యం పెంపొందించే (%జదీూౌ%) పథకానికి సంబంధించిన వివరాలను కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖను కోరారు. ఇందుకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శఖావత్ సానుకూలంగా స్పందించి, లోక్ సభలో %జదీూౌ% పథకం వివరాలను తెలియజేసినట్లు మంగళవారం ఢిల్లీ పార్లమెంట్ ప్రాంగణంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు వివరించారు. “సేవా ప్రదాతల కోసం సామర్థ్య నిర్మాణం” (%జదీూౌ%) పథకం కింద, పర్యాటక మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందనీ అందు బాటులో ఉన్న సమాచారం ప్రకారం, పథకం ప్రారంభించినప్పటి నుండి దేశ వ్యాప్తంగా లక్షలాది మందికి శిక్షణ ఇచ్చారని ,దీని ఫలితంగా నియామకాలు, స్వయం ఉపాధి, వ్యవస్థాపకత, ఉన్నత చదువులను ఎంచుకుని తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలో వేసుకున్న వారెందరో ఉన్నారని చెప్పారు. శిక్షణ పూర్తయిన తర్వాత 59210 మందికి నియామకాలు లభించాయని కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖ తెలియజేసినట్లు ఎం పి దగ్గుమళ్ళ ప్రసాదరావు వెల్లడించారు. ఇందులో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ కూడా ప్రాధాన్యత నిచ్చినట్లు ఆయన వివరించారు. అంతేకాకుండా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు పార్లమెంటు సర్వతో ముఖాభివృద్ధిని దృష్టిలో



ఉంచుకొని, పర్యాటక రంగానికి పెద్దపీట వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలియజేశారు. దీనికి కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ సానుకూలంగా కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ సానుకూలంగా స్పందించదన్నారు.తన విజ్ఞప్తిని మన్నించిన కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర శకావత్ కు ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కృతజ్ఞతలు తెలిపారు.

# పంచాయతీలో ప్రజా సమస్యల పరిష్కారం శ్రీకారం చుట్టిన చంద్రగిరి ఎమ్మెల్యే

**చంద్రగిరి ఆగస్టు 12/ఎల్లో సింగం**
చంద్రగిరి మండలం కల్ రోడ్ పల్లి పంచాయతీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని ముందుగా కల్ రోడ్ పల్లి పంచాయతీకి విచ్చేసిన ఎమ్మెల్యే మహిళలు కర్పూర హారతులు పట్టి ఘన స్వాగతం పలికిన కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ప్రభుత్వం.గత సంవత్సర పాలనలో చంద్రగిరి మండలంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే గడిచిన 5 సంవత్సరాలలో కల్ రోడ్ పల్లి పంచాయతీ అభివృద్ధికి నోచుకోలేదు అని తెలిపిన ఎమ్మెల్యే కల్ రోడ్ పల్లి పంచాయతీలో సుమారు 26 పనులకు 3కోట్ల 24 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది అని తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని కల్ రోడ్ పల్లి పంచాయతీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఇచ్చిన అర్జీలు సుమారు 80% వరకు పరిష్కారం అయ్యాయి కొన్ని అర్జీలు కోర్టు, ఇతర పరిధిలో ఉండడం వల్ల పరిష్కారం చూపు లేదని ఎమ్మెల్యే తెలిపారు.



పంచాయతీలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే . చంద్రగిరి మండలాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తాం: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే నా ప్రథమ లక్ష్యం అని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే

# తీరంగ్ ర్యాలీ విజయవంతం

## ఆగస్టు 12,13.14 ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగరవెయ్యాలి

## ఎమ్మెల్యే బోండామహేశ్వరరావు

**ఎల్లో సింగం విజయవాడ ఆగస్టు 12**
స్వతంత్ర దినోత్సవం ఆగస్టు 15 సందర్భంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ గౌరవనీయులు బోండా ఉమా మహేశ్వర రావు గారి ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం 10 గంటలకు సింగనగర్ ప్రాంతంలో తీరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది, సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 78వ, స్వతంత్ర దినోత్సవ సందర్భంగా హర్ గర్ తీరంగా యాత్రలో భాగంగా ఆగస్టు 12,13,14, ప్రతి ఇంటిపైన కూడా మన జాతీయ జెండాన్ని ఎగర వేసే విధంగా కార్యక్రమాన్ని నిర్వహిం చాలని నాయకులకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ యాదవ్ గారు. నాయకులు అభిమానులు పాల్గొన్నారు



# ఆగస్టు 9 అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గిరిజన సమస్యలపై సదస్సు




**దేవీపట్నం ఆగస్టు 12(ఎల్లో సింగం ప్రతినిధి):**
మండలంలో మంటూరు ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏజెన్సీ గిరిజన సంఘం మరియు రైతు కూలీ సంఘం ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో ఈరోజు సదస్సు జరిగింది.ఈ సదస్సుకి చదల పోశారావు రెడ్డి అధ్యక్షత వహించగా ఏజెన్సీ గిరిజన సంఘం అధ్యక్షులు, కొండమొదలు సర్పంచ్ వేట్ల విజయ, రైతుకూలీ సంఘం(ఆం,ప్ర) ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సహాయ కార్యదర్శి వంజం జోగారావు, ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు వేట్ల సత్యనారాయణ, ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్య దర్శి తాతి బుల్లబ్బాయి, పీ. వెంకట కృష్ణ ,ఎం పెంటారావు ,ఎం చందర్రావు తదితరులు మాట్లాడారు,నాయకులు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం అంటే పండగలాగా ఉత్సవం లాగో చేసుకోవటం కాదని ఈరోజు ఆదివాసి సమాజం మొత్తం ఎదుర్కొంటున్నసమస్యలను పరిష్కారాల కోసం తమ హక్కుల కోసం నిలబడటం కోసం ప్రతిన పూనడమే ఆదివాసి దినోత్సవం యొక్క సందేశం అన్నారు అందుకే మన సంఘం పిలుపు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ప్రపంచ ఆదివాసి హక్కుల దినముగా పాటించాలని పిలిపిచ్చారు కావున ఈరోజు ఒకపక్క పోలవరం ప్రాజెక్టు ముంపు పేరుతో లక్షలాదిమంది గిరిజనులను జల సమాధి చేస్తున్నారు సరైన పునరావాసం కల్పించకుండా అరా కోరా వసతులతో అతి కొద్దిమంది కాలనీలకు పంపుతున్నారు 20వేల మందికి పునర్వాసం కల్పించాల్సి ఉండగా కేవలం 12 వేల కుటుంబాలకు మాత్రమే కాలనీలు కట్టి అక్కడ సరైన మౌలిక వసతులు లేకుండానే కాలనీలకు తరలించారని ,అక్కడ ఒకరికి ఇంటి నష్ట పరిహారం వస్తే మరొకరికి ఆర్ అండ్ ఆర్ రాలేదని, కటాఫ్ తేదీ పేరుతో వందలాది మంది యువతీ యువకుల ను ఆర్ అండ్ ఆర్ కి అనర్హులు గా ప్రకటించి నష్ట పరిహారం లు రాకుండా చేశారని అనేక మంది కి ఇప్పటి వరకు రావాల్సి అన్ని రకాల నష్టపరిహారం లు రాక భూములు ఇవ్వక అనేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీలో మంచినీరు ,మరుగు దొడ్ల,కరెంట్ తదితర మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని,అనేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీలో మంచినీరు ,మరుగు దొడ్ల,కరెంట్ తదితర మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినా వారిమీద వీరు,వీరుమీదవారు మాట్లాడుతూ నిర్వాసితుల సమస్య లు పరిష్కరించడం లేదని మరో పక్కన గిరిజన పోరాటాలు,తిరుగుబాట్లు ఫలితంగా వచ్చిన అటవీ సంరక్షణ చట్టాలను,అటవీ హక్కుల చట్టాలను 1/70 ,పీసా చట్టాలను అమలు చేయకుండా వీటిని సవరించి అటవీ సంపదలను,ఖనిజ సంపద లను విదేశీ స్వదేశీ కార్పొరేట్ల కి దోసిపెడుతున్నారని,అందుకోసం ఆదివాసి లను అడవులనుండి గెంటి వేయడానికి పెద్ద ఎత్తున కుట్రలు చేస్తున్నారని, జీ ఓ 3రద్దు చేసి చదువుకున్న ఆదివాసి యువతీ యువకుల కు అన్యాం చేస్తున్నారని ,ప్రాజెక్టులు, నేషనల్ పార్కు లు గనుల తవ్వకాల పేరుతో గిరిజనులను నిర్వాసితులను చేస్తున్నారని,వీటికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపిచ్చారు.
పునరావాస సమస్యలు పరిష్కారం అవ్వాలి అంటే పార్టీలకు అతీతంగా నిర్వాసితుల అంతా ఐక్యంగా పోరాడాలి అని, ఆవిధముగా ఈ ఆదివాసి దినం సందర్భంగా గట్టి నిర్ణయం తీసుకోవాలన్నారు

# రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం...

## రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్

- వరి నాట్లు వేసిన ఎమ్మెల్యే శిరీష దేవి విజయ్ భాస్కర్.
- భారీ ట్రాక్టర్ ర్యాలీ, సంఘీభావం తెలిపిన రైతులు..





రంపచోడవరం ఆగస్టు 12 (ఎల్లో సింగం ప్రతినిధి)

రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ ఎం శిరీషదేవి విజయ్ భాస్కర్ అన్నారు. మండలంలోని పోలవరం నుండి రంపచోడవరం వరకూ మంగళవారం అన్నదాత సుఖీభవ ఆనందోత్సవాల భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత రంపచోడవరం ప్రధాన కేంద్రంలోని తెదేపా వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. అనంతపురం గోగుమిల్లి గ్రామంలోని రైతు పారా వెంకన్న భూమిలో పూజ చేసి వరినాట్లు వేశారు. అనంతరం రైతులతో ట్రాక్టర్, ద్విచక్రవాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. తెలుగు యువత అధ్యక్షులు ఎం. విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ లో ఆమె మాట్లాడుతూ ప్రతీ రైతు మొహంలో చిరునవ్వు చూడటమే కూటమి ప్రభుత్వధ్యేయం అన్నారు. గత ప్రభుత్వం రైతులకు అందజేసిన దానికంటే ఎక్కువ మొత్తంలో అన్నదాత సుఖీభవ -%ూవీ% కిసాన్ పథకం కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వము ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతీ రైతుకు సం""నికి రూ, 20000లు అందజేసే క్రమంలో మొదటి విడతగా రైతుల పెట్టుబడికి ప్రోత్సహంగా రూ :7000/-లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు మళ్లించినట్లు పేర్కొన్నారు. దానికి గాను రైతులు స్వచ్ఛందంగా ట్రాక్టర్లతో, ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. రైతులు పండించిన ప్రతీ పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ముందుకు సాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆనతి కాలంలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆనతి కాలంలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలలోకొనుగోలు చేసిన వెంటనే నగదు వారి ఖాతాలకు వేసిన ఘనత చంద్రబాబు నాయుడు ప్రభుత్వముదే అన్నారు. రైతులు ట్రాక్టర్లకు, ద్విచక్ర వాహనాలకు పసుపు జెండాలు కట్టుకొని కూటమి ప్రభుత్వానికి సంఘీభావం తెలుపుతూ భారీ ర్యాలీ చేసి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ సౌజన్యములో ఈ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబు రమేష్,సీతంశెట్టి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

---

# బీసీల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యం -%మీూూ% బొండా ఉమ

మంగళవారం సాయంత్రం 6:30"గం లకు " సింగ్ నగర్ లోని సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద గౌడ కార్పొరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తి టిడిపి నాయకులు కొనకల్ల బుల్లయ్య డివిజన్ బీసీ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు గారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు...ఈ సందర్భంగా బొండా ఉమ గారు మాట్లాడుతూ :-బీసీల అభ్యున్నతికి, ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి చేస్తోంది, ఎవరైతే బీసీ సోదరులు ఉన్నారో వాళ్ళందరికీ ఈ పథకాలు ఎంతో ఉపయోగపడతాయి అని, నాయీ బ్రాహ్మణ సోదరులకు వారి షాపుల్లో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అని దీని ద్వారా వారి ఆర్థిక భారం తగ్గుతుంది....అదేవిధంగా చేనేత కార్మికులకు ప్రభుత్వం 5 కోట్ల రూపాయల ఆర్థిక సాయం అందిస్తోంది అని, చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి, చేనేత కార్మికుల జీవనోపాధిని మెరుగుపరచడానికి ఈ సహాయం ఎంతగానో ఉపయోగపడుతుంది అని...హ్యాండ్లూమ్ వారికి 200 యూనిట్ల నుండి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నారు. దీనివల్ల హ్యాండ్లూమ్ పరిశ్రమకు ఊతమిస్తుంది. అంతేకాకుండా చేనేత సోదరులకు ప్రతి సంవత్సరం 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారు. వారి కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుంది. గౌడ సోదరులకు గతంలో షాపుల్లో 10% రాయితీ కల్పించి, 345 షాపులు ఇచ్చారు, ఇప్పుడు బార్బర్ షాపులకు కూడా రాయితీ కల్పిస్తున్నారు, బీసీ బడుగు బలహీన వర్గాల పార్టీ అంటే తెలుగుదేశం పార్టీ అని తెలియజేశాన...

కార్యక్రమంలో:- టిడిపి రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, సెంట్రల్ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ఇప్పిలి రామ్మోహన్, రాష్ట్ర పద్మశాలి సంఘం డైరెక్టర్ సింగం



వెంకన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి లుక్కా సాయిరాం గౌడ్, బెజవాడ తిరుపతి, పిరియ సోమేశ్వరరావు, సొంటి శివరాం ప్రసాద్, ఈశ్వర్, కర్ణం రమణ, అమర్నాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు....

---

# ఏజెన్సీలో అన్ని పంచాయతీల పరిధిలోగల గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా తగు చర్యలు

## రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం

రంపచోడవరం ఆగస్టు 12 (ఎల్లో సింగం ప్రతినిధి):

మంగళవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయపు సమావేశపు హాల్లో అన్ని పంచాయతీలకు సంబంధించిన సర్పంచులతో, అన్ని పంచాయతీలకు సంబంధించిన సచివాలయ కార్యదర్శులతో అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు కొరకు ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కె. కోటేశ్వరరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలో అన్ని పంచాయతీ పరిధిలో గల గ్రామాలలో మౌలిక సదుపాయాలు అమలకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని అన్ని పంచాయతీల పరిధిలో గ్రామాలలో మౌలిక సదుపాయాల సమస్యలకు సంబంధించిన వివరాలను ఒక ప్రొఫార్మా లో దరఖాస్తులు సమర్పించాలని సమర్పించిన వాటిని పరిశీలించి సాధ్యమైనంతవరకు అమలు చేయుటకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆసుపత్రిలో డెలివరీ అయిన పిల్లలకు ముందుగా పేర్లు పెట్టిన యెడల 21 రోజులలో ఇంటి వద్దకే బర్త్ సర్టిఫికెట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలో మారుమూల గ్రామాలలోని గిరిజనులు అదేవిధంగా గిరిజన బాలబాలికలు ఆధార్ కార్డు ఎన్రోల్మెంట్ చేసుకునే విధంగా ప్రత్యేక ఆధార్ కార్డు సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. మారుమూల గ్రామాలకు సంబంధించిన రోడ్లకు ఫారెస్ట్ క్లియరెన్స్ మంజూరు చేయించాలని అదేవిదంగా మారుమూల గ్రామాలకు లింకు రోడ్లు, మారుమూల గ్రామాలకు మెయిన్ రోడ్లు, వివిధ గ్రామాలలో త్రాగునీటి సౌకర్యం, వివిధ గ్రామాలలో అంగన్వాడి సెంటర్లకు పక్కా భవనాలు, ప్రాథమిక పాఠశాలలకు పక్కా భవనాలు, వివిధ గ్రామాలలో కరెంట్ స్తంభాలు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని మారుమూల గ్రామాలకు సంబంధించిన సర్పంచులు ప్రాజెక్ట్ అధికారి వారి దృష్టికి తీసుకురావడం జరిగింది వెంటనే ప్రాజెక్ట్ అధికారి స్పందించి సర్పంచులు తెలియపరిచిన సమస్యలని పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతిరోజు పంచాయతీల ద్వారా ప్రజలకు త్రాగునీరు పూర్తిస్థాయిలో ఎప్పటికప్పుడు సరఫరా చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో వచ్చుచున్నది లేనిది అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వైద్యాధికారులు సిబ్బంది సకాలంలో వచ్చుచున్నది లేనిది సర్పంచులను ప్రాజెక్ట్ అధికారి అడిగి తెలుసుకున్నారు. అన్ని పంచాయతీ పరిధిలోగల గ్రామాలలో మలేరియా ప్రబలకుండా ఎక్కడికక్కడ పాగింగ్ చేయించాలని అదేవిధంగా మలేరియా స్ప్రేయింగ్ చేయించాలని, ఎప్పటికప్పుడు



పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా దోమలు ప్రభలకుండా ఎక్కడికి అక్కడ మురుగు గుంటలు లేకుండా తగు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో ప్రతినెల ఒకటో తారీకున లబ్ధిదారులకు వివిధ రకాలైన సామాజిక పింఛన్లు ఇండ్ల వద్దకు వెళ్లి అందించాలని ఆయన అన్నారు. తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధన ప్రకారం నిత్యవసర సరుకులు సకాలంలో అందించాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పి ఫోర్ ప్రోగ్రాం ద్వారా బాగా వెనుకబడిన మీకు నచ్చిన కుటుంబాలను దత్తత తీసుకొని వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ నరసింహారావు, అన్ని పంచాయతీలకు సంబంధించిన సర్పంచులు, పీఎంయు అధికారిని చంద్రకళ,పంచాయితీల కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్థిక అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**రంపచోడవరం ఆగస్టు 12(ఎల్లో సింగం ప్రతినిధి):**
అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో అన్నదాత సుఖీభవ తొలివిడత రైతుల ఖాతాలో జమ కావడంతో పాడేరు నియోజకవర్గం ఇంచార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో తలారిసింగి నుండి పాతబస్టాండ్ వరకు రైతు సంబర భారీ ర్యాలీలో సాగింది ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం వర్ధిలాలి అంటూ నినాదాలు చేసారు ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యతిధిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన హామీ సూపర్ సిక్స్ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తుచా తప్పకుండా అమలు చేస్తుందని రైతులకు రొష్ట్ర ప్రభుత్వం తుచా తప్పకుండా అమలు చేస్తుందని రైతులకు ౦తు బంధుగా అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందాని రైతుల ఖాతాలో నేరుగా ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా డబ్బులను ప్రతి రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని రైతులకు భరోసా గా రైతులకు సంవత్సరానికి 20వేల రూపాయలు విడతల వారీగా రైతు ఖాతాలో జమ చేస్తామని చెప్ప మాట తప్పకుండ అమలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నదాతలకు అండగా నిలవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు అనంతరం పాడేరు నియోజకవర్గం ఇంచార్జి గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ గతంలో రైతులకు వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని సంవత్సరానికి 14వేల రూపాయలు రైతులకు ఇస్తామని చెప్పి దానిని పూర్తిగా అమలు చేయని పరిస్థితి గతంలో చూశామని ప్రజా సమస్యలను తక్షణమే పరిస్కారం చూపే గొప్ప ప్రభుత్వం టీడీపీ కూటమి ప్రభుత్వమని రైతులకు ఆర్థికంగా నిలబెట్టడమే కూటమి ప్రభుత్వం ధ్యాయమని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి




అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడ కృష్ణారావు,బీజేపీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతి కుమారి,బీజేపీ సీనియర్ నాయకుడు కురుసా ఉమామహేశ్వరరావు,పీ ఏ సి ఎస్ చైర్మన్ డప్పొడి వెంకటరమణ, సూపర్ ఎంపీపీ రమణ మూర్తి,జి. మాడుగుల అప్పలరాజు,చింతపల్లి మండల అధ్యక్షులు పూర్ణచ్చందర్ రావు,బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు,దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణి,శోభకోట సర్పంచ్ పలాసీ శశి భూషణం నాయుడు, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ,టీడీపి నాయకులు రాధాకృష్ణ,డి,వి కుమారి,మర్ల మణి త్రినాధ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రైవేట్ బస్సు ఓనర్లు, వర్కర్లు, సిబ్బంది జీవితాలతో ఆడుకోవద్దు

### ప్రెస్ మీట్ లో సీఐటీయూ నేతలు ప్రభుత్వానికి హెచ్చరిక




**తిరుపతి ఆగస్టు 12/ఎల్లో సింగం**
రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ నుండి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన నేపథ్యంలో ప్రవైట్ బస్సు ఓనర్లకు నష్టం జరగకుండా చూడాలని,వారి జీవితాలతో ఆడుకోవద్దు అని నేడు యశోద నగర్లో ఉన్న సీఐటీయూ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీటింగ్లో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సందర్భంగా సిఐటియు నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రైవేటు బస్సులకు నష్టం కలగకుండా ప్రభుత్వం విధి విధానాలు రూపొందించాలన్నారు. ప్రవేట్ బస్సుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ టాక్స్ ల ద్వారా ఆదాయం సమకూర్తుందని అన్నారు. ప్రైవేట్ బస్సులకు నష్టం రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం దేనని పేర్కొన్నారు. తిరుపతిలో42 టౌన్ సర్వీస్ బస్సులు నడుస్తున్నవని అన్నారు. టౌన్ సర్వీస్ బస్సులు ప్రజలకు, భక్తులకు సేవలందిస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలో నడుస్తున్న టౌన్ సర్వీస్ బస్సులు వల్ల వందల కుటుంబాలు బ్రతుకుతున్నాయని అన్నారు. ప్రవేటు బస్ ఓనర్లతో ప్రభుత్వం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు . అవసరమైతే ప్రవేటు బస్సులు ను అద్దె ప్రాతిపదికన తీసుకొని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈకార్యక్రమంలో సీఐటీయూ నేతలు టి.సుబ్రమణ్యం,కే.వేణుగోపాల్,పి.బుజ్జి,బస్ ఓనర్లు శేషయ్య, శివ ప్రసాద్, వరదారెడ్డి,లోక,రవి,అయ్యప్ప,దొర,శివ, చంగల్ రాయులు, చిన్నదొర పాల్గొన్నారు.టి సుబ్రహ్మణ్యం సిఐటియు నగర అధ్యక్షులు

## వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

**విజయవాడ, ( ఎల్లో సింగం ప్రతినిధి):**
బంగాళాఖాతం మధ్య ప్రాంతాలలో సముద్ర మట్టానికి సగటున 3.1 %-% 5.8 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని దీని ప్రభావంతో రేపు పశ్చిమమధ్య, దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడేందుకు అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఆతదుపరి 48 గంటల్లో ఇది బలపడే సూచనలు ఉన్నాయని తెలిపారు. దీని ప్రభావంతో రానున్న రెండు రోజులు కోస్తాంధ్రలో పలుచోట్ల భారీ వర్షాలు నమోదైయ్యేందుకు అవకాశం ఉందన్నారు. ఇప్పటికే ప్రభావిత జిల్లాల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు ప్రఖర్ జైన్ వెల్లడించారు.

## అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన కూనవరం

**రంపచోడవరం ఆగస్టు 12( ఎల్లో సింగం ప్రతినిధి):**
కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మొదటి విడత నిధులు విడుదల చేసి రైతుల ఖాతాలో ఏడు వేల రూపాయలు జమ అయి కూటమి ప్రభుత్వం రాష్ట్ర రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సందర్భంగా ఈ రోజు రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష భాస్కర్ గారి ఆదేశాల మేరకు కూనవరం మండలం కాచవరం గ్రామం నుండి ట్రాక్టర్లతో ర్యాలీగా పోచవరం పోచవరం కాలనీ దూగుట్ట కుళ్లపాడు గ్రామాల మీదుగా నర్సింగపేట గ్రామం వరకు రైతులను ప్రజలను కలుసుకుంటూ ఇచ్చిన హామీని నెరవేర్చిన విషయం గురించి అందరికీ వివరిస్తూ ర్యాలీగా వెళ్ళడం జరిగింది ఈ కార్యక్రమంలో కూనవరం మండల సొసైటీ చైర్మన్ తోటకూర వెంకటేశ్వరరావు కూనవరం మండలం టీడీపీ క్లస్టర్ ఇన్చార్జి కొక్కిరేణి ఆదినారాయణ కాచవరం టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు గడేసుల సత్యనారాయణ సీనియర్ నాయకులు గడ్డిపాటి ప్రసాద్ అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (%జుఎజ%) హాస్పిటల్ డైరెక్టర్



చదలవాడ శివ కృష్ణ సీనియర్ నాయకులు తోటకూర వెంకటప్పయ్య చింతం రమేష్ గడేసుల చందు తోటకూర భద్రం షేక్ సుభాన్ ఆలూరి రవీంద్ర గడేసుల ప్రసాద్ ఆలూరి కృష్ణ బీజేపీ నాయకులు చిమడబోయిన వెంకన్న జనసేన నాయకులు దగ్గుబెల్లి ప్రభాకర రావు సంగుల నాగేశ్వర రావు యన్నా కామేష్ కాచవరం బూత్ ఇంచార్జి దగ్గుబెల్లి వినోద్ తెలుగు యువత నాయకులు కర్రి వేణు పంకు రామకృష్ణ సొందే గాంధీ తదితరులు పాల్గొన్నారు

## దాడిలో గాయపడిన పవన్‌ని అన్నివిధాల ఆదుకుంటాం ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్

**తిరుపతి, ఆగస్టు 12/ఎల్లో సింగం**
దాడిలో గాయపడిన పవన్ ని పరామర్శించి అతనిని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంటుందని ఎస్సీ కమిషన్ చైర్మన్ కె . ఎస్. జవహర్ మీడియా సమావేశంలో తెలియజేసారు.మంగళవారం స్థానిక రుయా ఆసుపత్రి నందు దాడిలో గాయపడిన పవన్ ని పరామర్శించి అనంతరం పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ ఈ నాటి రాకెట్ యుగంలో ఇలాంటి అవాంచనీయ సంగటనలు జరగటం చాలా దురదృష్ట కరం అని అన్నారు. బలహీనులపై దాడులు చేయడం దారుణమని, ఇప్పుడే బాధితుడైన పవన్ తో మాట్లాడానని సుమారు 25 మంది చుట్టుముట్టి దాడి చేశారని అందులో 16 మందిని పేర్లతో సహా గుర్తించానని తెలిపాడని అన్నారు. అందులో గుర్తించిన వారందరి పైన కేసులు నమోదు చేశారని తెలిపారు. అతనికి ప్రభుత్వం అట్రాసిటీ తరపున రావాల్సిన రాయితీలు అన్ని అందేలా చూస్తామన్నారు. దాడి చేసిన వారు ఎంతటి వారైనా చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరిని ఉపేక్షించేది లేదని తెలిపారు. ఈ ప్రభుత్వం ఏర్పడ్డాక దళితులకు అండంగా ఉండాలని ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నన్ను నియమించారని ఆ పదవికి న్యాయం చేసే విధంగా బాధ్యతలు నిర్వర్తిస్తానని తెలిపారు. రాజకీయాలకతీతంగా ఏ దళితుల మీద దాడి జరిగిన సరే చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తిరుపతి లాంటి పుణ్యక్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి ఎటువంటి కుల మతాలు అడ్డు రాలేదని అలాంటి మహోన్నతమైన ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయ0టే చాలా



దురదృష్టకరమని తెలిపారు. ఈ విషయమై ఎస్పీతో మాట్లాడి డాడీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. అట్రాసిటీ కేసు అంటే దాడి చేసిన వారు, చూసినవారు కూడా శిక్షార్హులని అన్నారు. అలాగే ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న పవన్ కి అవసరమైన వైద్య సదుపాయాలను కల్పించాలని వైద్య అధికారులకు సూచించామన్నారు.. ఈ అట్రాసిటీ కేసు కొరకు అవసరమైతే ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి త్వరితగతిన నిందితులకు శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రాంతం మాత్రమే కాకుండా రాష్ట్రంలో ఎక్కడైనా దళితులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, యాదవ కార్పోరేష చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీన్ అండ్ బ్యుటిఫికేషణ్ చైర్మన్ సుగుణమ్మ, మాజీ ఎం.ఎల్.ఎ లు పరసారత్నం, సూరజ్, శ్రీధర్ వర్మ, దళిత సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in